SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అందరు కోరుకొనునది
అశోకా
సుగంధ వక్కపొడి

ఆంధ్రపత్రిక

కె. వీరోగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

Regd. H. No: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 58, సంచిక 314

విజయవాడ శుక్రవారం 17 2 1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

రాష్ట్రంలో 61 శాసనసభ, 11 లోక్‌సభ స్థానాలకు రేపే పోలింగ్

నాలుగవ సార్వత్రిక ఎన్నికల ద్వితీయ ఘట్టం కార్యక్రమం

బ్రహ్మానందరెడ్డి, చెన్నారెడ్డి, విశ్వనాథంతో సహా 232 మంది అభ్యర్థుల పోటీ

హైదరాబాదు, ఫిబ్రవరి 17 :

రాష్ట్రంలో 61 అసెంబ్లీ, 11 లోక్‌సభ నియోజకవర్గాలలో రేపు పోలింగ్ జరుగుతుంది

నాలుగవ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో రెండవ రోజుగా జరుగనున్న ఈ ఎన్నికలలో ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి అయిదుమంత్రివర్గసహచరులలో ఐదుగురు సభ్యులతోసహా మొత్తం 232 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, స్వతంత్రపార్టీ అభ్యర్థితో ముఖాముఖి పోటీ ఎదుర్కొంటున్నారు.

రేపు పోలింగ్ జరుగనున్న 61 శాసనసభా నియోజకవర్గాలలో ఏడు లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ఈ ఏడు కాకుండా నాలుగులోక్‌సభ నియోజకవర్గాలలోని కొన్ని ప్రాంతాలు కూడా ఈ శాసనసభ నియోజకవర్గాలలో ఉన్నాయి. దాదాపు 45 లక్షల మంది వోటర్లు ఈ నియోజకవర్గాలలో ఉన్నారు. పదకొండు లోక్‌సభ నియోజకవర్గాలలో 10 నియోజకవర్గాలకు రేపు పోలింగ్ పూర్తి అవుతుంది. 11 వ నియోజకవర్గానికి మిరి రోజున, అనగా ఫిబ్రవరి 21 వ తేదీన పోలింగ్ పూర్తి అవుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో పాటు ఆర్థికమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ పి. వి. జి రాజు, ఆరోగ్యమంత్రి శ్రీ ఎన్. అర్. వై. శివరామప్రసాద్, విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి, పంచాయితీరాజ్ మంత్రి డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, రేపు పోలింగ్ జరుగనున్నవనియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారు.

రేపు పోలింగ్ జరుగనున్న లోక్‌సభా స్థానాలలో ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తన్నీరు విశ్వనాథం, ప్రదేశ్ కాంగ్రెసు మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. పెద్దిరాజు వెంకట్రావు తోపాటు సంచలనం పోటీనివిరుద్ధంగా నున్నారు. డా. జి. ఎస్. వెల్కోటే, కేంద్ర ప్రభుత్వ మాజీ ఉపమంత్రి డా. డి. ఎస్. రాజు, ఎ. పి. సి. సి. కోశాధికారి శ్రీ మద్దిసుదర్శనం కూడా రేపు పోలింగ్ జరిగే లోక్‌సభా నియోజకవర్గాలలో అభ్యర్థులు.

పరకరావుపేట నియోజక వర్గంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ కొత్తూరి వెంకటేశ్వర్లుతో ముఖాముఖి పోటీ ఎదుర్కొంటున్నారు. ఆ పరకూ అందిన సమాచారం బట్టి

మిగతా 2 వ పేజీలో)

ఫరూక్‌నగర్ లూటీకేసులో 67 మంది అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : ఫరూక్‌నగర్ లూటీ కేసులో ఇంత వరకు షాద్‌నగర్ పోలీసులు 67 మందిని అరెస్టు చేశారు.

సబ్—ఇన్‌స్పెక్టర్ వద్ద నుంచి దొంగిలించబడిన రివాల్వరును కూడా మహబూబ్‌నగర్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కృష్ణకుమార్ స్వాధీనం చేసుకొనటం జరిగింది.

జనవరి 15 వ తేదీన, మహబూబ్‌నగర్ జిల్లా ఫరూక్‌నగర్‌లో ఒక కల్లుగుడాలమీద దాడి చేసి, ఇంకా దుండగం చేయ తలపెట్టిన గుంపుపై సబ్—ఇన్‌స్పెక్టరు గులామ్ దస్తగిర్ మాలిక్ కాల్పులు జరిపారు.

కాల్పులలో ఒకరికి తీవ్రంగా మరొకరికి కొద్దిగాను గాయాలయినవి.

సబ్—ఇన్‌స్పెక్టర్‌కు, హెడ్ కానిస్టేబుల్‌కు, ఇద్దరు పోలీసులకు కూడా గాయాలు అయినవి. ఆ గందర గోళంలో అల్లరిమూకలు సబ్—ఇన్‌స్పెక్టరు రివాల్వరును కాజేశారు.

సబ్—ఇన్‌స్పెక్టరుకు చేతి ఎముక దెబ్బతిన్నందుకు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. అనంతరం అనుపత్రి నుంచి విడుదల చేశారు.

595 మందిలో ఒక్కరు ఓటువేసిన బూత్

రాజస్థాన్‌లో సంఘటన

జైపూర్, ఫిబ్రవరి 16: కంబల్‌గిర్ (ఉదయ పూర్ జిల్లా) నియోజకవర్గంలో బస్సీ పోలింగ్ కేంద్రంలో వోటు చేయవలసిన 595 మంది మహిళలలో ఒక్కరు మాత్రమే వోటు చేశారు. పురుషులు విరివిగా వచ్చి వోట్లు వేశారు.

హైదరాబాదుకు సంజీవయ్య రాక

హైదరాబాదు, ఫిబ్రవరి 16 : కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శనివారం కర్నూలు మీద హైదరాబాదు వస్తారు.

ఢిల్లీ అల్లరులకు పాకిస్తాన్, అతుల్యఘోష్ బాధ్యులు

పూరీ శంకరుల ఆరోపణ : కామరాజ్‌ను సజీవంగా దహనంచేయాలన్న పథకం

బొంబాయి, ఫిబ్రవరి 16

రాజధాని నగరంలోని నవంబర్ ఏడవ తేదీనాటి సంఘటనలకు కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ అతుల్య ఘోష్ బాధ్యులని, వారు అక్రమానికి పెనుడీయిపి కుట్రదారులని జగద్గురు పూరీ శంకరాచార్యా నేడు ఆరోపించారు.

న్యూఢిల్లీలో జరిగిన సంఘటనలకు శ్రీ పాటిల్, శ్రీ అతుల్య ఘోష్‌లు బాధ్యులన్న శ్రీ మధులిమాయే ప్రకటనతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని పత్రికా విలేకరుల గోష్ఠిలో జగద్గురువులు చెప్పారు. ప్రశాంతమైన వూరేగింపు బయలుదేరడానికి ముందుగానే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ గృహం దగ్ధం చేయడం జరిగింది. శ్రీ కామరాజును సజీవంగా దహనం చేయాలన్నది ముందు వేసుకున్న పథకమేనని సాధువులకుగాని ఆందోళన నిర్వాహకులకుగాని ఆ సంఘటనతో ఎట్టి ప్రమేయం లేదని శంకరాచార్య చెప్పారు.

తమ రాజకీయ ప్రయోజనాలకోసం అహింసాయుతంగా ప్రశాంతంగా ఉన్న సాధువుల ఆందోళనను తమకు అనువుగా శ్రీ పాటిల్ అతుల్యఘోష్‌లు వినియోగించుకుంటున్నారని పూరీ శంకరులు చెప్పారు. గతరాత్రి అనంతరం 40 శవాలను తొలగించడం తాము కళ్లారా చూసామన్నారు. ఆందోళన జరుపుతున్న సాధువులపై ఆ కాల్పులు జరుపడం, బాష్పవాయు ప్రయోగం జరుపడం జరిగిందన్నారు. అయితే సాధువులు ఎట్టి కవ్వింపు చర్యలు జరుపలేదన్నారు.

పాటిల్ దిగ్భ్రాంతి

ఢిల్లీ సంఘటనలతో తమకు, అతుల్య ఘోష్‌కు సంబంధం కలదన్న పూరీ శంకరుల ఆరోపణ తమకు నివ్వెరపాటు కల్గించిందని శ్రీ పాటిల్ చెప్పారు. తమకు ఎట్టి సంబంధం లేదన్నారు.

జగద్గురువులకు రాజకీయంగా అంత వ్యక్తిగతమైన ఆసక్తికలదని తాము ఎన్నడు భావించలేదని, ప్రభుత్వానికి సంబంధించిన ఆరోపణలను దేశీయాంగ మంత్రిత్వ శాఖ పరిష్కరిస్తుందని అన్నారు.

జగద్గురువులంటి ఆధ్యాత్మిక చింతనా పరులు రాజకీయ దూషణలో జోక్యం కలుగచేసుకుంటారని తాము భావించలేదని శ్రీ పాటిల్ అన్నారు. దానిని వారు తమ రాజకీయ అనుయాయులకు వదలి ఉండవలసిందన్నారు.

రాజధాని విద్యార్థులపై బాష్పవాయువు

20 మందికి గాయాలు: హోటల్ రేట్లు తగ్గింపుకై ఆందోళనలో విపరిణామం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 16 :

ధరవరలను 1967 జనవరి 1 వ తేదీస్థాయికి తగ్గించవలసిందిగా నగరంలోని హోటల్ యజమానులను, కిరాణావర్తకులను కోరుతూ ఊరేగింపుగా బయలుదేరిన విద్యార్థులను చెదరగొట్టడానికి హైకోర్టు సమీపాన పోలీసులు ఈవేళ బాష్పవాయువు ప్రయోగించారు.

పోలీసులు సిటీ కాలేజి ఆవరణలో ప్రవేశించి, విద్యార్థులపై "ఏకక్షణారపితంగా" లాఠీలు ప్రయోగించి 20 మందికిపైగా విద్యార్థులను గాయపరచారని విద్యార్థుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

పోలీసులను విడారించగా, విద్యార్థుల వూరేగింపును చెదరగొట్టడానికి తాము బాష్పవాయువు ప్రయోగించవట్లు ఒప్పుకున్నారు. అయితేఇందుకుసంబంధించివివరాలు మాత్రం వారు వెంటనే చెప్పలేకపోయారు.

విద్యార్థులు విడుదలచేసిన పత్రికా ప్రకటన ఈ దిగువ వివరాలు పేర్కొన్నది. ధరలు తగ్గించాలనేదని, హోటల్ యజమానులను కోరుతూ, వాసిరామ్ భగవాన్‌దాస్ కాలేజీ విద్యార్థులు వూరేగింపుగా బయలుదేరారు. హైకోర్టు సమీపాన సిటీ సైన్స్ కాలేజీ విద్యార్థులు ఆ వూరేగింపులో కలిశారు. ఆ సమయంలో వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీలు, బాష్పవాయువు ప్రయోగించారు.

పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి "ఎలాంటి కవ్వింపు లేకుండా" తీసుకున్న చర్యను నాసిక్‌రామ్ భగవాన్ కాలేజీ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు విద్యార్థులకు సంబంధించి "ధరల ప్రతిఘటన సంఘం" సంయుక్త సమావేశ కర్త ఖండించారు.

ఈ సందర్భంలో విద్యార్థి నాయకులు శ్రీయుతులు సదానంద్, రామ్‌మోహన్‌లను పోలీసులు నిర్బంధించారు.

ఆ ప్రాంతంలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు అయింది. పాత లోపి హోటళ్లకు పోలీసులకావలాలున్నారు.

శాంతిప్రయోజనాలకు అణుశక్తి: భారత్‌కు రష్యా తోడ్పాటు

సోవియెట్ శాస్త్రజ్ఞులతో భారత ప్రతినిధి వర్గం చర్చలు సఫలం: శారాభాయ్ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 16 :

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించే నిమిత్తం భారత్, సోవియెట్ యూనియన్‌ల మధ్య విస్తృత ప్రాతిపదికపై సహకారం నెలకొల్పుకునే విషయమై సోవియట్ శాస్త్రజ్ఞులతో, భారత అణుశక్తి సంస్థ ప్రతినిధివర్గం సఫలప్రదమైన చర్చలు జరిపింది

భారత ప్రతినిధి వర్గంలో భారత అణుశక్తి సంస్థ అధ్యక్షుడు డాక్టర్ విక్రమ్ శారాభాయి ప్రధాన మంత్రి కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా ప్రభృతులు వున్నారు.

డాక్టర్ శారాభాయ్ నిన్న ఇక్కడ సోవియట్ శాస్త్ర విజ్ఞాన పరిషత్తు అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్. వి. కెల్డిష్‌ను కలుసుకుని చర్చించారు.

క్రిందటి మాసంలో సోవియెట్ శాస్త్రజ్ఞులు భారత్ సందర్శించినప్పుడు తాము రాలేక పోయినందుకు ప్రొఫెసర్ కెల్డిష్ విచారం వ్యక్తపరచారని, మరోసారి భారత్‌కు తప్పక రావాలని ఆతురత చెందుతున్నారని చెప్పారని డాక్టర్ శారాభాయ్ పేర్కొన్నారు.

వీరు, సోవియెట్ అణుశక్తి శాంతి ప్రయోజనాల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎ. ఎమ్. పెట్రోసియంట్‌సు కూడా కలుసుకున్నారు. వీరినిగాక డాక్టర్ మొరొకోవ్, డాక్టర్ ఇ. డి. మిలిన్ స్కోవ్, డాక్టర్ ఫెడొరోవ్‌లను కూడా డాక్టర్ శారాభాయ్ కలుసుకుని సంభాషించారు.

అణుశక్తిని శాంతి ప్రయోజనాలకువినియోగించే విషయంలో రెండు దేశాల మధ్య విస్తృతమైన సాంకేతిక సహకారం నెలకొల్పుకోడానికి సోవియెట్ శాస్త్రజ్ఞులు ఎంతో సుముఖత వెల్లడించారని డాక్టర్ శారాభాయ్, శ్రీ ఎల్. కె. ఝాలు భారతీయ విలేకరులతో చెప్పారు.

అంతేగాక భారత్ చేపట్టిన రోదసి పరిశోధన కార్యక్రమాలకు కూడా సోవియెట్ సహకారం లభించే అవకాశంకలదని తెలిపారు.

రెండు దేశాలకు సమిష్టి ప్రయోజనాలు గరిగిలిన విస్తృత రంగం కలదని తాము తెలుసుకున్నందుకు సంతోషిస్తున్నారని, ముఖ్యంగా ఐసొటోపులను విరివిగా వినియోగించడంలో సోవియెట్ గడించిన అనుభవాన్ని భారత్ పొందవచ్చునని, రష్యాలో జరిగిన అణు ప్రయోగం ఫలితంగా అణుశక్తి సాయంతో ప్రత్తి పంటను ఇతోధికం చేయడానికి వీలైనదని, భారత్‌లో కూడా ప్రత్తి పంటల ఉత్పత్తికి ఈ పద్ధ

(మిగతా 2 వ పేజీలో

అందరినీ ఆనందింపజేసే చిత్రం
పక్కవాళ్ళ గవ్వాల్ రాలగొడ్తా... రాస్కెల్!
నేను కష్టపడ్డ పళ్లు కాదు నాన్నవి!
శాంతివిలాస్ పిక్చర్స్
పిన్ని
తప్పక చూడండి!

కన్నతల్లుల హృదయాలను కరగింపజేసే
కరుణామయ సన్నివేశాలతో నిండిన
మహోత్తర పౌరాణిక ఈస్ట్‌మన్ కలర్ చిత్రం
భక్త ప్రహ్లాద
(ఈస్ట్‌మన్ కలర్)
నవయుగ
AVM PRODUCTIONS

6 వ వారం
గౌరి ప్రొడక్షన్స్ వారి
గజపాలుడు భూపాలుడు
పూర్ణా రిలీజ్
నిర్మాత: S. భావనారాయణ దర్శకత్వం: G. విశ్వనాథం

వాహినీవారి
రంగులరాట్నం
నిర్మాత-దర్శకుడు: బి. యన్. రెడ్డి
దేశభక్తులం మేమండి
దేహియనుచు వచ్చామండి
ఒక్కసారి ఓటిచ్చి పంపితే
మీజోలికి యిక రామండి.
వేడేచూడండి!

విశాలాంధ్ర ప్రేక్షక మహాశయులకు విజ్ఞప్తి
— నిన్నటి పత్రికలలో —
మధు పిక్చర్స్
ఇద్దరు మొనగాళ్లు
చిత్రం రేపే విడుదల అని ప్రకటించబడింది. కాని విద్యుచ్ఛక్తి సరఫరాలో ఇంకనూ యేర్పడుచున్న అంతరాయముల కారణముగా
ఇద్దరు మొనగాళ్లు చిత్రం
విడుదల తేదీ నిరవధికంగా వాయిదా వేయబడినది.
మీరు దీనిని సహృదయంతో స్వీకరించ ప్రార్థన.
ఇట్లు
విజయవాడ 16-2-67
మధు పిక్చర్స్
నవయుగ ఫిలింస్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

యూనిట్: హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంట్

రామచంద్రపురం - హైదరాబాద్ 32

ప్రకటన నెం. 3/67 తేదీ. 9-2-67

ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు ప్రస్తుతమున్న ఖాళీలకు, ఏర్పడబోయేవాటికు నిర్ణీత రుసుము (తిరిగి జమకాదు) "భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హైదరాబాద్—32"కు పంపించబడునట్లు క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరు రూపమున అభ్యర్థి దరఖాస్తులు భారత పౌరుల నుండి కోరబడుచున్నవి.

1. స్టోర్ కీపర్ గ్రేడు ii .... రు. 250—10—290—15—380
2. డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడు 'ఏ' (మెకానికల్).... రు. 250—10—290—15—380
3. డ్రాఫ్ట్స్‌మన్ గ్రేడు 'ఏ' (ఎలక్ట్రికల్).... రు. 250—10—290—15—380
4. ఎలక్ట్రీషియన్ గ్రేడు 'ఏ'... రు. 205—7—240—8—280
5. ఫిట్టర్ గ్రేడు 'ఏ' (సర్వీస్ ప్లాంట్స్—మెయింటెనెన్స్).... రు. 205—7—240—8—280
6. మెకానిక్ గ్రేడు 'ఏ' (ఇ. ఒ. టి. క్రేన్స్—మెయింటెనెన్స్).... రు. 205—7—240—8—280
7. మోటారు మెకానిక్ గ్రేడ్ 'ఏ' (i) డీజల్ (ii) పెట్రోల్....రు. 205—7—240—8—280
8. ఇంస్ట్రుమెంట్‌మెకానిక్ గ్రేడు 'ఏ' రు. 205—7—240—8—280
9. ఎలక్ట్రీషియన్ గ్రేడు 'బి'.... రు. 150—5—175—6—205
10. ఫిట్టర్ గ్రేడు 'బి' (సర్వీస్ ప్లాంట్స్—మెయింటెనెన్స్).... రు. 150—5—175—6—205
11. మెకానిక్ గ్రేడు 'బి' (ఇ ఒ టి క్రేన్స్—మెయింటెనెన్స్) రు. 150—5—175—6—205
12. మోటార్ మెకానిక్ గ్రేడు 'బి' (i) డీజల్ (ii) పెట్రోల్ రు. 150—5—175—6—205
13. ఇంస్ట్రుమెంట్‌మెకానిక్ గ్రేడు 'బి' రు. 150—5—175—6—205
14. మోటార్ మెకానిక్ గ్రేడు 'సి' రు. 125—3—131—4—155
15. లేడ్స్‌మన్ గ్రేడు (IV) (ఫిట్టర్—కం—ఆపరేటర్/వల్‌హౌస్) రు. 110—3—131—4—143
16. స్టెనోస్ (పురుషుడు) రు. 150—5—175—6—205 ఇబి—7—240—8—256—ఇబి—8—280

పోస్టల్ ఆర్డరు విలువ 1 నుండి 8 వరకు గల ఉద్యోగములకు రు 3/— (షెడ్యూల్ తెగలకు 75 పై) 9 నుండి 16 వరకుగల ఉద్యోగములకు రు.2/— (షెడ్యూల్ తెగలకు 50 పై)

గరిష్ఠ వయోపరిమితి 1 నుండి 10 ఉద్యోగములకు: 35 ఏండ్లు 16వ ఉద్యోగమునకు—25 ఏండ్లు.

అర్హతలు మరియు అనుభవము —

ఉద్యోగము 1 — మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమాతోపాటు 3 ఏండ్ల అనుభవము లేక సైన్సు/ఆర్ట్సు/కామర్సులో గ్రాడ్యుయేటయివుండి యంత్రములు, ఫర్నిషింగ్ స్టోర్సు హాండ్లింగులోనూ, స్టోర్‌కీపింగ్, ప్రిజర్వేషన్, స్టోర్ అకౌంటింగ్ వగైరా పనులలో ఒక భారీ పారిశ్రామిక సంస్థలో 6 ఏండ్ల అనుభవము.

ఉద్యోగము ముఖ్య అవసరములు (బ్రాస్ట్ స్టోర్ మరియు వోల్డింగ్ స్టోరువంటి వాటితోపాటు వివిధ స్టోర్సు నిర్వహణ, పర్యవేక్షణ పద్ధతుల విస్తరణలపై పనిచక్కగా తెలిసియుండుట కైత్వేరవాణా, జమురేజి, వార్షిక నివారణ విధానములలో ప్రత్యక్ష పరిజ్ఞానము త్వరగా అంటుకొనే సరుకులు, పెట్రోలియం ప్రొడక్టులు, ప్రేలుడు పదార్థములు హాండిలో చేయుటము, స్టోర్ చేయుటం, పంపిణీ చేయుటం చక్కగా తెలిసియుండవలయును విభిన్నసీమారికరములు ఉపయోగము, క్రేనులు, పోర్క్‌లిఫ్ట్ ట్రక్, అక్యుములేటర్ ట్రక్ వంటి భారీ వస్తువులు హాండిల్‌చేయు యంత్రములను ఉపయోగించి యుండవలయును. ఇన్‌వెంటరీ కంట్రోలుయొక్క మాతవ సాంకేతిక విధానాలు బాగుగా తెలిసియుండవలయును. ఎన్నికకాబడిన అభ్యర్థులు నిబంధనలమేరకు రూ 2000 సెక్యూరిటీ లేక ఫిడిలిటి గ్యారంటీ ఇన్‌స్యూరెన్సు బాండ్‌కాని యివ్వవలయును గమనిక: 15—10—66 తేదీతో గల నెం. 15/66 ప్రకటన ననుసరించి గ్రేడు II స్టోర్‌కీపరు ఉద్యోగమునకు దరఖాస్తు చేసియున్నవారు తిరిగి దరఖాస్తు పంపనక్కరలేదు. క

ఉద్యోగము 2 — మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమాతోపాటు భారీ పారిశ్రామిక సంస్థలోని మెయింటెనెన్సు అండ్ సర్వీసెస్ డిపార్టుమెంటు యొక్క డ్రాయింగ్ ఆఫీసులో 3 ఏండ్ల అనుభవము వివిధ యంత్ర పరికరములు మరియు ఇతరసాధనములకు విడి భాగములు సెక్షనల్ డ్రయింగులు తయారు చేయడం తెలిసియుండవలయును

ఉద్యోగము 3 — ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిప్లొమాతోపాటు ఒక భారీ పారిశ్రామిక సంస్థలో డ్రాయింగ్ ఆఫీసులో ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ విధానము, పవర్‌లోడ్ సర్వీసులు వంటి పనులలో 3 ఏండ్ల అనుభవము. ఎస్టిమేట్లు తయారు చేయుకలిగి యుండవలయును

ఉద్యోగము 4 ఐ టి ఐ సర్టిఫికేట్‌తో ఒక భారీ పారిశ్రామిక సంస్థలో యంత్ర పరికరములసర్వీసర్లయొక్క ఎలక్ట్రికల్ కంట్రోల్ గీర్సుకు సంబంధించిన విద్యుత్ పరికరములు మెయింటెనెన్సులో 8 ఏండ్ల అనుభవము. హెచ్‌టి పరియు ఎల్‌టి వంపిణీ విధానము, ఇన్‌స్టలేషన్, మెయింటెనెన్సులలో అనుభవముండవలయును బాయిలర్‌హౌస్, ప్రొడ్యూసర్‌గాస్‌ప్లాంటు వగైరాసర్వీస్‌ప్లాంట్లు పరియు ఇ ఒ టి క్రేన్లలో అనుభవము అదనపు అర్హతగా పరిగణింపబడును.

ఉద్యోగము 5 — ఐ టి ఐ సర్టిఫికేట్‌తోపాటు ఒక భారీ పారిశ్రామిక సంస్థలోని మెయింటెనెన్సు శాఖలో 8 ఏండ్ల అనుభవము. ఏర్ కంప్రెషర్లు, బాయిలర్‌ప్లాంట్ ప్రొడ్యూసర్ గ్యాస్‌ప్లాంట్, ఆక్సిజన్ ప్లాంట్, స్టీం అండ్ గాస్‌పైప్ లైన్లు, వంపులు పరియు యంత్ర సహాయక పరికరముల మెయింటెనెన్సు, మరమతులువంటి పనులు బాగుగా తెలిసియుండవలయును.

ఉద్యోగము 6 — ఐ టి ఐ సర్టిఫికేట్‌తోపాటు 100 టన్నులకెపాసిటివరకుగల ఎలక్ట్రికల్ వోవర్‌హెడ్ ట్రావెలింగ్ క్రేను మరమతులు చేయుట, మెయింటెనెన్స్ చేయడములో 8 ఏండ్ల అనుభవము. డీసిల్‌తో నడుపబడు మొబైల్ క్రేన్లపై అనుభవము అదనపు అర్హతగా పరిగణింపబడును.

ఉద్యోగము. 7:— (i)&(ii) మోటారు మెకానిక్ వృత్తిలో సర్టిఫికేటులోపాటు ఒక భారీ పారిశ్రామిక సంస్థలోని మోటార్ వర్క్‌షాపులో మోటారు బండ్ల (డీజల్, పెట్రోలు) మేజరు ఓవర్‌హౌల్, మరమతులు నిర్వహించుటలో 8 ఏండ్ల అనుభవము. భారీ శకటముల డ్రయివింగ్ లైసెన్సు 3 ఏండ్లకాలము కలిగియుండవలయును.

ఉద్యోగము. 8:— ఐ. టి. ఐ సర్టిఫికేట్‌తోపాటు ఒక భారీ పారిశ్రామిక సంస్థయందు అమ్మీటర్లు, వోల్టమీటర్లు, ఎనర్జీమీటర్లు, ఏవోమీటర్లు, మెగ్గర్లు, థర్మోకపుల్ పిరోమీటర్లు, ఉష్ణమానకములు, ఇండికేటర్లు, రికార్డర్లు, ప్లానిమీటర్లు వగైరా పరికరముల మరమతులుచేయుటములో 8 ఏండ్ల అనుభవము. రిలేటెస్టింగ్ కిట్, వోవర్‌లోడ్ సెట్టింగ్, ఎర్త్‌ఫాల్ట్, డిఫరెన్షియల్ రిలేస్, సర్క్యూట్ బ్రేకర్సులపనితీరు కూడా తెలిసియుండవలయును.

ఉద్యోగము. 9:— 4 వ ఉద్యోగమునకు తెలిపిన అర్హతలు. కాని కావలసిన కనీసానుభవము 5 ఏండ్లు.

ఉద్యోగము. 10:— 5 వ ఉద్యోగమునకు తెలిపిన అర్హతలు. కాని కావలసిన కనీసానుభవము 5 ఏండ్లు.

ఉద్యోగము. 11:— 6 వ ఉద్యోగమునకు తెలిపిన అర్హతలు. కాని కావలసిన కనీసానుభవము 5 ఏండ్లు

ఉద్యోగము 12: (i & ii) మోటార్ మెకానిక్ వృత్తిలో ఐ. టి. ఐ సర్టిఫికేట్‌తో పాటు ఒక భారీ పారిశ్రామిక సంస్థలోని మోటార్ వర్క్‌షాపులో మోటారుబండ్ల (డీజల్, పెట్రోల్) మేజర్ ఓవర్‌హౌల్, మరమతులు నిర్వహించడములో 8 ఏండ్ల అనుభవము. భారీ శకటములు నడుపుటకు లైసెన్సు కలిగియుండవలయును.

ఉద్యోగము. 13:— 8 వ ఉద్యోగమునకు తెలిపిన అవసరతలు. కాని కావలసిన కనీసానుభవము 5 ఏండ్లు.

ఉద్యోగము. 14:— ఐ. టి. ఐ సర్టిఫికేట్‌తోపాటు గురించిన ఆటోమొబైల్ వర్క్‌షాపులో కాని లేక ఒకభారీపారిశ్రామిక సంస్థలో [illegible] కాని బండ్లయొక్క మెయింటెనెన్సు, మరమతులు ఎనిమిది ఏండ్ల అనుభవము.

ఉద్యోగము. 15:— viii స్టాండర్డుతోపాటు నీటినరఫా పంపుల మెయింటెనెన్సు ఆపరేషన్‌లో 4 ఏండ్ల అనుభవము. పంపులు వోవర్‌హౌల్ చెయుట, మరమతు చేయుట తెలిసియుండవలయును.

ఉద్యోగము. 16:— మెట్రికులేషన్ అయివుండి సీనియర్ గ్రేడు నర్సింగ్ కోర్సు ఉత్తీర్ణులై యుండవలయును. మరియు వారి పేర్లు స్టేట్ నర్సింగ్ రిజిస్టర్లలోనికి దానియందు నమోదయి యుండవలయును. ఒక పెద్ద వైద్యశాలయందు చేసిన 5 ఏండ్లపాటు స్టాఫ్ నర్సుగా పని చేసిన అనుభవము. ఆపరేషన్ థియేటరు, బ్లడ్ బ్యాంకులో ప్రత్యేక శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాముఖ్యము చూపబడును.

16 వ ఉద్యోగమునకు నిబంధనలు మేరకు యూనిఫారమ్ అలవెన్సు, వాషింగ్ అలవెన్సు, ఉచితముగా అన్‌ఫర్నిష్డ్ నివాసవసతి అనుమతించబడును.

4 నుండి 14 వరకు గల ఉద్యోగములకు ఐ. టి. ఐ సర్టిఫికేట్ లేకుండ నిర్ణయించబడానికంటే హెచ్చు అనుభవము కలిగి యున్న వ్యక్తులు కూడ పదరి ఉద్యోగములకు పరిశీలింపబడుదురు.

గమనిక:—(i) అసాధారణ అర్హతలుకలిగిన అభ్యర్థుల విషయములో అవసరమైన వయసు, అర్హతలు, అనుభవముల పరిమితి సడలించబడును (ii) పైజీతము స్కేలుపై హెచ్చు ప్రారంభవేతనము అనుమతించబడును. (iii) ఇతర అర్హతలు సమానముగ వుండి పెడ్యూలు కులములకు, తెగలకు చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత చూపబడును.

ప. రా:— తమ అధికారులద్వారా దరఖాస్తులుపంపడములో ఆలస్యమగునని తలచే అభ్యర్థులు తమ దరఖాస్తులకు 'అడ్వాన్సు కాపీలను' పంపవచ్చును. అడ్వాన్సు కాపీ పంపినప్పుడు దరఖాస్తుల రుసుము దానితో జతపర్చి పంపవలయును. దరఖాస్తులను 'సాధారణ కాలము' పై ఈ క్రింది వివరములు తెలియజేస్తూ, అటెస్టుచేయబడిన సర్టిఫికేట్ ప్రతులను జతపర్చి పంపవలయును. ఇటీవల తీయించుకొన్న పాస్‌పోర్టు సైజు ఫొటోగ్రాఫునొకదానిని దరఖాస్తు మొదటి పుటకు పై భాగమున కుడివైపు అంటించవలయును.

(1) దరఖాస్తు చేస్తున్న ఉద్యోగముపేరు (2) అభ్యర్థి పూర్తి పేరు (విడి అక్షరములలో) (3) చిరునామా (ఎ)ప్రస్తుతము (బి) శాశ్వతము (4) పుట్టిన తేదీ (5)జన్మస్థలము, తాలూకా, జిల్లా, రాష్ట్రము. (6)అభ్యర్థి ఏరాష్ట్రమునకుచెందినవారు (7) జననము (8) షె. కు. షె. తెగకు చెందిన వారా? (9) అర్హతలు (ఎ) అకడమిక్ (బి) టెక్నికల్ (10) ప్రస్తుతము చేస్తున్న, లేదా చేసిన ఉద్యోగానుభవము (i) [illegible] సంస్థ పేరు (ii) ఉద్యోగము పేరు (iii) తేదీలతోసహా అనుభవకాలము IV లీనుకొంటున్నజీతము (V) పదవిచేయుటకు కారణములు (11)కోరుతున్న జీతము (12) ఉద్యోగములో చేరేందుకు కావలసిన కాలపరిమితి (13) పోస్టల్ ఆర్డరు నెంబరు, లేదా (14) దరఖాస్తుదారుని సంతకము.

పూర్తి చేసిన దరఖాస్తులు ఉంచబడిన కవర్లపైన ప్రకటన నెంబరు, దరఖాస్తు చేస్తున్న ఉద్యోగముపేరు వ్రాయవలయును. ప్రతియొక్క ఉద్యోగమునకు వేరు దరఖాస్తు ఫారములు మరియు 1—2—67 తేదీనాటికి 'గ్రా' చేసిన [illegible] పోస్టల్ ఆర్డర్లు పంపవలయును. ఇదివరకే ప్రభుత్వ పబ్లిక్ రంగములోని సంస్థలలో పనిచేస్తున్నవ్యక్తులు తమ దరఖాస్తులను తమపై అధికారులద్వారా పంపవలయును. జీతములతోపాటు డి.ఏ. మరియు సి.పి.ఎస్., ఎల్.టి.సి. వగైరా రాయితీలకర్హులగు దకలవు. ప్రాజెక్టు టవున్‌షిప్‌లో కుటుంబపుపద్ధతి ప్రకారమువలె నివాసవసతి లభించును. ఎన్నికకాబడిన అభ్యర్థులు తమ నివాసవసతికి మరియు రామచంద్రపురం వద్దగల వర్క్‌సైటుకు (హైదరాబాద్ సిటీకి సుమారు 25 కి.మీ. దూరమునవున్నది) రాకపోకల ప్రయాణఖర్చులు ఏర్పాటు చేసుకొనవలయును, ఉచితస్థైన అభ్యర్థులను హైదరాబాదు, 32 రామచంద్రపురం వద్దకు పిలుస్తు ఇంటర్వ్యూకు పిలువబడినవారికి నిజంధనంపను [illegible]

సీనియర్ నర్సింగ్ సూపర్‌వైజర్ —పీపరుకు దరఖాస్తులు 1967 [illegible] తేదీ [illegible] యును

మధ్యప్రదేశ్‌లో ప్రశాంతంగా పోలింగ్

ఎక్కువగా ఓట్లు వేయించడానికి కాంగ్రెస్. జనసంఘ్ కార్యకర్తల కృషి

భోపాల్, ఫిబ్రవరి 16

మధ్యప్రదేశ్‌లో నేడు ఒక్క మధ్యప్రదేశ్‌లో పోలింగ్ జరుగుతున్నది నాలుగు లోక్‌సభ స్థానాలకు పూర్తిగాను ఒకటి లోక్‌సభ స్థానాలకు పాక్షికంగాను 55 నియోజక వర్గాలలో పోలింగ్ ప్రారంభమైంది.

నేటి పోలింగ్‌లో 33.69 లక్షలమంది వోటర్లు పాల్గొనవలసి ఉండగా [illegible] అభ్యర్థులు పోటీచేస్తున్నారు. వీరిలో 92 మంది ఇండిపెండెంట్‌లు మిగిలినవారు వివిధ పార్టీలకు చెందినవారు.

రాష్ట్ర మంత్రులు రాజామహేశ్‌చంద్ర—సింగ్, జీజీ.ఆర్.అనంత్, శ్రీ అర్జున్‌సింగ్‌లు పోటీ చేస్తున్న నియోజకవర్గాలలోకూడా నేడు పోలింగ్ జరుగుతున్నది.

రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. సి. శుక్లియా, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఐ. తివారిలు పోటీచేస్తున్న నియోజకవర్గాలలో కూడా నేడు పోలింగ్ జరుగుతున్నది.

కేంద్ర ఉపమంత్రి శ్రీ విద్యాచరణ్‌శుక్ల పోటీచేస్తున్న మహాసముంద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోకూడా నేడు పోలింగ్ జరుగుతున్నది. డాక్టర్ భూబ్‌చంద్‌బేస్కై ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. అన్ని ప్రతిపక్షాలు ఆయనకు మద్దతు చేస్తున్నాయి. జనసంఘం, ఇండిపెండెంట్ అభ్యర్థులుకూడా పోటీచేస్తున్నారు.

మరోలోక్‌సభ స్థానానికి రాష్ట్ర మంత్రి గణేష్ పద్మావతిదేవి పోటీచేస్తున్నారు. అదేనియోజకవర్గంనుంచి రెండు పర్యాయాలు ఆవిడ గెలిచి ఉన్నారు. ఆవేళ ఆ నియోజకవర్గంలో పోటీ చెప్పుకోతగినంతగా లేదు

పోలింగ్ క్రమంగా మందమందగా జరుగుతుందని భావిస్తున్నారు. నేటి ఉదయం 11 గంటలవరకు ఎట్టి అవాంఛనీయమైన సంఘటన జరిగిన వార్తలురాలేదు. వోట్లు పోలు చేయించడానికి కాంగ్రెసు, జనసంఘం కార్యకర్తలు చురుకుగా పనిచేస్తున్నారు. చాలామంది వోటర్లకు ప్రయాణ సదుపాయం సమకూరుస్తున్నారు.

—— ః ః ——

మణిపూర్‌లో 2 చోట్ల పోలింగ్ వాయిదా

ఇంఫాలు, ఫిబ్రవరి 16—ఉఖ్రులుసబ్ డివిజన్‌లోని వామూ పోలింగ్ స్టేషన్‌లోను, ఒంగ్‌పాలు సబ్ డివిజన్‌లోని సోమ్‌తాబూతులోను, అజ్ఞాత నాగ విద్రోహుల చర్యల వలితంగా పోలింగ్‌ను వాయిదా వేసినట్లు ఇక్కడకు వార్త అందింది.

శాంతియుతంగా అణుశక్తి వాడకం

(1 వ పేజీ తరువాయి)

తినే అనుసరించవచ్చునని డాక్టర్ భాభాయే పేర్కొన్నారు.

అణు భవుతిక శాస్త్రంలో సోవియెట్ సహకారాన్ని పొందడానికి, అభ్యర్థన భారిల్ కొంతమంది భారత ప్రవీణులు ఇక్కడకు రాగలరని ఆయన వెల్లడించారు.

భారత్, సోవియెట్ శాస్త్రజ్ఞుల సమావేశాన్ని ఈ ఏడాదిలో భారత్‌లో జరపాలని డాక్టర్ భాభాయే చేసిన ప్రతిపాదనకు సోవియెట్ శాస్త్రజ్ఞులు సుముఖత ప్రదర్శించారు.

తన అధికార హోదాలో గాక, శాస్త్రజ్ఞుడుగా ఈ ప్రతిపాదన చేశానని శ్రీ భాభాయే పత్రికలవారితో చెప్పారు.

ఒకవేళ ఈ సమావేశం జరిగితే, అది అనధికారికంగా నెహ్రూ అభివృద్ధి సంస్థి ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడుతుందని ఆర్థికాభివృద్ధి విద్యారంగం, నిరాయుధీకరణ, భద్రత, శాస్త్రీయ సహకారం వంటి సమస్యలపై నిర్మొహమాటంగా చర్చలు జరుగుతాయని ఆయన చెప్పారు.

ఒరిస్సాలో మిశ్రమ ప్రభుత్వ స్థాపన

జనకాంగ్రెసు స్వతంత్ర పార్టీల ఆశాభావం: కార్యక్రమం ప్రకటన

భువనేశ్వర్, ఫిబ్రవరి 15 : ఒరిస్సాలో ప్రతిపక్షాల విజయం సంభవించితే భారంలో స్వతంత్రపార్టీ — జన కాంగ్రెసుల మిశ్రమ మంత్రిమండల స్థాపనకు 21 అంశాలకల కార్యక్రమాన్ని రెండు పార్టీలు నేడు ప్రకటించాయి.

పురోగతులలో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ప్రకటింపబడిన కార్యక్రమాలలో ప్రతిపక్షాల ప్రచారానికి కొంత సంశయాన్ని నిర్దేశించారు. రాష్ట్రంలో తాము లోపరహిత మైన చక్కని ప్రభుత్వాన్ని ఏర్పరచగలమని ఆ సభకలలో వాగ్దానం చేశారు.

మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించడానికి ఒక సంఘాన్ని ఏర్పాటుచేయగల ఆ వినీతి నిరోధానికి లంబుడ్స్‌మన్ సంస్థను ఏర్పాటుచేయగలమని వారు ప్రకటించారు.

—— ః ః ——

రాజమండ్రి లోక్‌సభ సీటు

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీరామమూర్తి ఉపసంహరణ

రాజమండ్రి, ఫిబ్రవరి 16: రాజమండ్రి లోక్‌సభస్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిల్చిన న్యాయవాది శ్రీ బందరు శ్రీరామమూర్తి కాంగ్రెసు అభ్యర్థి డా. డి. ఎస్. రాజుకు ప్రయోజనం కలిగించేందుకుగాను తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నట్లు నేడు ప్రకటించారు.

కాంగ్రెసు అభ్యర్థులకు అఖండవిజయం సమకూర్చేందుకు తోడ్పడవలసిందిగా తమ మద్దతు దారులందరికీ శ్రీ శ్రీరామమూర్తి విజ్ఞప్తి చేశారు. (స్వ. వి.)

కొవ్వూరులో నలుగురు వ్యక్తులు అగ్నికి ఆహుతి

ప్రమాదంలో 90 పూరిండ్లు. కొన్ని వేలు విలువగల ఆస్తిపాస్తులు దగ్ధం

హైదరాబాదు, ఫిబ్రవరి 16, ఇప్పటికు గోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో నిన్న ఘోర మైన అగ్ని ప్రమాదం సంభవించి నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలైనట్లు నేడు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలు తెల్పుతున్నాయి

ఈ దుస్సంఘటనలో 90 పూరిండ్లు 18 బస్తాల బియ్యం, కరెన్సీ నోట్లు సహా కొన్ని వేల విలువ చేసే ఆస్తిపాస్తులు కూడ పరశురామప్రీతి అయ్యాయని తెలియవచ్చింది.

—— ః ః ——

రాజోలులో 70 శాతం ఓట్లు పోలు

రాజోలు, ఫిబ్రవరి 16: ఈ ప్రాంతంలో ఎలాంటి సంఘటన లేకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సుమారు 70 శాతంవోట్లు పోలయ్యాయి. తంతి తపాలాశాఖ సహా అన్ని శాఖలలోనూ తగిన బందోబస్తు ఏర్పాటు అయింది. కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు ఈ ఏర్పాట్లను తనిఖీ చేశారు. బదిగురు అభ్యర్థులు ఆశాభావం వ్యక్తంచేశారు. పోటీ తీవ్రంగాజరిగింది.

69 లోక్‌సభ, 752 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా పరిసమాప్తి

కొన్నిచోట్ల మాత్రం చెదురు మదురు సంఘటనలు:

మొత్తంమీద సరాసరి 60 శాతం పోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15.

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలోను, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోను నేడు పోలింగ్ ప్రథమమట్టం ప్రశాంతంగా ముగిసింది. నేడు ఓటు చేయవలసిన యిదు లుమంది ఓటర్లలో 50 నుంచి 60 శాతం వరకు తమ వోటు హక్కు వినియోగించుకున్నట్లు వివిధ కేంద్రాలనుంచి అందిన వార్తలు తెలుపుతున్నవి నేడు 69 లోక్‌సభ స్థానాలు, 752 శాసనసభ స్థానాలకు పోలింగ్ పూర్తి అయింది

ఓఖార్, ఆంధ్ర, మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో మాత్రం చెదురు మదురుగా కొన్ని సంఘటనలు జరగడం తప్పితే మిగిలిన చోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. వోటర్లు ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. చాలామంది ఓటర్లు వరిచినా కూడా లెక్క చేయకుండా గంటల తరబడి క్యూలో నిలబడి వోటు వేశారు.

ఈరోజు 193 లోక్‌సభ. 769 అసెంబ్లీ నియోజక వర్గాలలోను పోలింగ్ పూర్తి అయింది.

ఎనిమిది రాష్ట్రాలనుంచి అందిన సమాచారాన్ని బట్టి, సుమారు అరవై వేల పోలింగ్ బూత్‌లపద్దన. పోలింగ్ ప్రారంభం కావడానికి ముందే వోటర్లు వచ్చి వరుసలలో నిలబడ్డారు. వాతావరణం బాగుంది.

పాట్నా దక్షిణ శాసన సభ నియోజక వర్గంలోని మసౌధి పోలింగ్ కేంద్రంలో 12—30 గంటలకు వోటింగ్ పాయిదా వేయవలసివచ్చింది. రెండు మూడు రోజుల్లో ఈ కేంద్రాల్లో మళ్లీ వోటింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారి చెప్పారు.

ఆంధ్రలో గుంటూరు జిల్లా మేమూరు శాసన సభ నియోజక వర్గంలో ఇద్దరు వ్యక్తులు హత్య చేయబడ్డారు. తమ అభ్యర్థి తరపున ప్రచారం చేయడం కోసం పీటు గాజులలంక గ్రామానికి వెళ్లినప్పుడు ఈ సంఘటన జరిగింది.

మైసూరులో ఒక వోట సంఘర్షణకు తలపడిన రెండు వర్గాలను చెదరగొట్టడంకు గాను పోలీసులు బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చింది.

మద్రాసులో అడయార్ సమీపంలో కాంగ్రెస్, డి. ఎం. కె. సభ్యుల మధ్య నేటి ఉదయం జరిగిన సంఘర్షణలో అలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఈ సంఘర్షణలో 11 మందిని అరెస్టు చేశారు.

కాంగ్రెస్, ప్రతిపక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు నేటి పోలింగ్‌ను ఎదుర్కొన్నారు.

పిరిలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ జై. బి. పటవ్, కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సి. ఎస్. అన్నాదురై (డి. ఎం. కె) శ్రీ సాలిగ్రామ జైస్వాల్ (ఎస్. ఎస్. పి) కలరు.

నేడు ఆంధ్ర, బీహార్, గుజరాత్, మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలోను మణిపూరులోను కేంద్ర పాలిత ప్రాంతంలోను మొత్తం 69 పార్లమెంటరీ స్థానాలు 752 శాసన సభ నియోజక వర్గాలలు పూర్తిగాను, 124 పార్లమెంటరీ స్థానాలు 16 శాసన సభ స్థానాలలో పాక్షికంగాను పోలింగ్ జరిగింది. మద్రాసు నగరంలో 75 శాతం వోట్లు పోలయినవి. ఇక్కడ వోటర్ల సంఖ్య 11.25 లక్షలు.

రేపు మధ్యప్రదేశ్‌లో 55 శాసన సభ స్థానాలకు, నాలుగు లోక్ సభ స్థానాలకు పూర్తిగాను, ఆరులోక్ సభ స్థానాలకు పాక్షికంగాను వోటింగ్ జరుగుతుంది.

మహారాష్ట్రలో మొత్తం వోటర్లు 82.5 లక్షలు కాగా 70 శాతం నేడు పోలు అయినవి. మద్రాసులో 69.5 లక్షల మంది వోటర్లలో 65 నుంచి 80 శాతం పోలుచేశారు.

గుజరాత్‌లో 35.8 లక్షల మంది వోటర్లలో 60 శాతం పోలుచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో 70 నుంచి 80 శాతం వోట్లు పోలయినవి.

—— ః ః ——

చైనా సరిహద్దుల్లో సేనల అప్రమత్తత

మావో ఉత్తర్వులు

పెకింగ్, ఫిబ్రవరి 16 : సాంస్కృతిక విప్లవం రక్షణసన్నాహాలను బలహీనపరచకుండా మొత్తము చైనా సరిహద్దులలోను సైనిక దళాలు అప్రమత్తంగా ఉండాలని మావో సేటుంగ్ ఉత్తర్వులు పంపినట్లు నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

సోవియెట్ యూనియన్‌కు అభిముఖంగా ఉన్న సింకియాంగ్ రాష్ట్రం సరిహద్దు పొడవునా, టైబెట్‌కు సరిహద్దులోగల పుకియున్ రాష్ట్రం సరిహద్దు పొడవునా, ఉత్తర వియత్నాంకు సరిహద్దులోగల వాన్‌కింగ్ రాష్ట్రంలోను సైనిక దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని మావో ఆదేశించినట్లు పెకింగ్‌లోని ఒక పోస్టర్ వెల్లడించింది.

మావ్ వ్యతిరేకులకు రష్యా ఆయుధాల హామీ

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 15: రష్యా మావో వ్యతిరేకులకు ఆయుధ సహాయం చేయడానికి సంసిద్ధంగా వున్నట్లు ఒక ఆంగ్ల పత్రిక ప్రకటించింది.

మావో వ్యతిరేకులు యీ విషయాన్ని పెద్ద పెద్ద అక్షరాలతో వాల్‌పోస్టర్లపైన వ్రాశారని యీ పత్రిక పేర్కొన్నది. ఇవి దక్షిణ చైనాలో ఎక్కువగా వ్రాయబడి వున్నాయి. రష్యనులు టాంకులనే మావో వ్యతిరేకులకు యిస్తామని అన్నట్లు యీ పోస్టర్లలో పేర్కొన్నాయి.

చైనా సేనాని చర్చలు

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 16—సోవియెట్ యూనియన్ చేయగల సహాయం విషయమై చర్చలు జరిపేందుకు చైనా సేనాని జనాకీక్యోక్ హాంగ్ వుహన్ బాటర్‌లో రష్యన్ లను కలుసుకొంటున్నారని హాంగ్‌కాంగ్‌స్టార్ పత్రిక నేడు ప్రకటించింది.

అవుటర్ మంగోలియా రాజధానిలో చర్చలు రహస్యంగా కొనసాగుతున్నట్లు చైనా నుండి వార్తలు అందాయని ఈ ఆంగ్ల పత్రిక పేర్కొన్నది.

చైనావల్ల ఆగ్నేయ ఆసియాకు ముప్పు

సైనిక ఒప్పందం అవసరమని జనరల్ మొకోజింతా వివరణ

కౌలాలంపూర్, ఫిబ్రవరి 15 : చైనా రాజ్య విస్తరణ విధానాన్ని ఎదుర్కొనడానికి ఆగ్నేయాసియా దేశాల మధ్య ఒకరకమైన సైనిక ఒప్పందం అవసరమని ఇండోనీసియా ప్రతినిధి వర్గం నాయకుడు జనరల్ మొకోజింతా నిన్న పత్రికా విలేకరులతో చెప్పారు. 18 మంది సభ్యులు ఇండోనీసియన్ ప్రతినిధి వర్గం మలయా రక్షణ అధికారులతో ప్రస్తుతం సంప్రదింపులు జరుపుతున్నారు.

అలాంటి ఏర్పాటు ఒక్కటే చైనా రాజ్య విస్తరణను ఎదుర్కొనగలదని జనరల్ మొకోజింతా అన్నారు.

మదురైలో ఇద్దరు విద్యార్థులకు గాయాలు

సత్యారు, ఫిబ్రవరి 15: మదురైలో [illegible] రాయ కళాశాలలో పి. యు. సి. చదువుతున్న ఇద్దరు విద్యార్థులను తీవ్రమైన గాయాలతో నేడు ఎక్స్‌టెన్ అనుపత్రిలో చేర్చారు.

వీరిపట్టణంలో ప్రచారం చేసిన అనంతరం వీరు నిన్న రాత్రి ఒక భవన

కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, కర్నూలు జిల్లాలలో 80 శాతం ఓట్లు పోలు:

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 16:

నిన్న జరిగిన పోలింగ్‌లో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలోనూ, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య పోటీ చేస్తున్న కర్నూలు జిల్లాలోనూ 80 శాతం వరకు ఓట్లు పోలైనట్లు వార్తలు అందాయి.

వీరా నియోజకవర్గంలో 75394 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలోదాదాపు 80 శాతం మంది ఓట్లు పోలయినట్లు లభించిన వార్తల వారి అంచనాలవలన తెలుస్తున్నది.

వీరా పట్టణంలో 29000 ఓట్లు ఉన్నాయి. అక్కడ దాదాపు 75 శాతం పైగా పోలై అయ్యాయి.

కాంగ్రెసు, ఇండిపెండెంట్ అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా జరిగినట్లు చెప్పబడుతోంది.

పెరాల, కారంచేడు, కొత్తపేట, గుమిడిపాలెం, వేమూరు, గుమ్మడిదుర్రు ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కె. రోశయ్యకు ఎక్కువగా ఓట్లు పడినట్లు చెబుతున్నారు.

చీరాల, బాపట్లపేట, తూర్పూరు పాలెం, మొదలైన ప్రాంతాలలో కాంగ్రెసు అభ్యర్థికి ఎక్కువ అనుకూలంగా వచ్చినట్లు చెబుతున్నారు.

వేమూరు ప్రాంతంలో ఎక్కువ మంది జాలర్లు ఉన్నారు. వారిలో చాలామంది నిరక్షరాస్యులైనందున, అక్కడి ఓట్లు చాలా వరకు చిహ్నాలని, (గుర్తింపు ముద్రలు వేసి వెయ్యవలసినట్లు తెలుస్తోంది) కొందరు అన్ని గుర్తులపైనా కూడా గుర్తింపు ముద్రలు వేసినట్లు చెబుతున్నారు.

మధ్యాహ్నం ఒక దశలో వివాద కమ్యూనిస్టులు కాంగ్రెసు అభ్యర్థికి ఓటు వెయ్యమని చెప్పినట్లుగా కొన్ని పదంతులు కూడా వ్యాపించాయి.

బాపట్ల

బాపట్ల నియోజకవర్గంలో కూడా దాదాపు 75 శాతం దాకా ఓట్లు పోలయ్యాయి.

ఇక్కడ 1955లో కాంగ్రెసుకు అనుకూలంగా ఉన్న వాతావరణం తిరిగి ఏర్పడినట్లు చెబుతున్నారు.

బాపట్ల పట్టణంలోను, యాజలిపర్కాలలోను కాంగ్రెసుకు మంచి మెజారిటీ రాగలదని చెప్పబడుతోంది.

పొన్నూరు

పొన్నూరు నియోజకవర్గంలో 72000 మంది ఉన్నారు. ఇక్కడ కూడా 75 నుంచి 80 శాతం దాకా ఓట్లు పోలయ్యాయి.

పొన్నూరు పర్కాలో కొట్టి గ్రామాలలో మినహా లుప్తే, కాంగ్రెసుకు ఎక్కువ మెజారిటీ లభిస్తుందని అంటున్నారు. కాకుమాను పర్కాలో కాంగ్రెసుకు, అతివాద కమ్యూనిస్టులకు సమానంగా బలం ఉన్నట్లు చెప్పబడుతోంది.

మొత్తం మీద బాపట్ల, చీరాల పొన్నూరు నియోజకవర్గాలలోని అన్ని గ్రామాలలోను కూడా స్త్రీలు అధిక సంఖ్యలో ఓటు చెయ్యడం జరిగింది.

ముదినేపల్లి

గుడివాడ, ముదినేపల్లి నియోజకవర్గాల గ్రామాలలో పోలింగు చురుకుగా సాగింది.

గుడివాడ పట్టణంలో మాత్రం మందకొడిగా సాగింది. మధ్యాహ్నం 1 గంట వరకు పట్టణంలో 30 నుంచి 40 శాతం వరకు ఓట్లు పోలయినవి. గ్రామాలలో 50 నుంచి 60 శాతందాకా ఓట్లు వేయటం జరిగింది.

ప్రతిఘాట స్త్రీలు పోలింగు కేంద్రాలలో పెద్ద పెద్ద క్యూలు కట్టించినవి. జూనాద పురం, గుడ్లవల్లేరు గ్రామాలలో 11 గంటలకే ఎర్రని ఎండలో ఒకటిన్నర ఫర్లాంగుల పొడుగున స్త్రీలు క్యూలలో నిలబడటం కన్పించింది. ఇంతవరకూ ఎట్టి అపాయకర సంఘటనలు జరుగ లేదు.

పోలీసు గస్తీ ఏర్పాటు జరిగింది. పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. కృష్ణయ్య, డి. ఐ. జి శ్రీ ఆర్. నారాయణ స్వామి గుడివాడ పార్లమెంటు నియోజకవర్గం మొత్తంలో ఎన్నికల నిర్వహణ పై పర్యవేక్షణ జరుపుతున్నారు.

ఆదోని

ఆదోని అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగు మందకొడిగా సాగుతున్నట్లు వార్తలు. కాంగ్రెసుకు మెజారిటీ రాగలదని భావిస్తున్నారు.

నల్గొండ జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: నల్గొండ జిల్లాలో నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గం క్రింద వచ్చే అయిదు శాసనసభ నియోజకవర్గాలలో నేడు పోలింగ్ పూర్తి అయింది. పోలింగ్ అన్నిచోట్ల ప్రశాంతంగా జరిగింది.

నేడు పోలింగ్ జరిగిన అయిదు నియోజకవర్గాలు, నల్గొండ, రామన్నపేట, ఆలేరు, భువనగిరి, మునుగోడు. ఈ అయిదు ప్రాంతాలలోను 60 శాతం ఓట్లు పోలయినట్లు అంచనా వేయబడింది. ఆయా నియోజకవర్గాల క్రింద వచ్చే గ్రామీణ ప్రాంతాలలో 40 నుంచి 50 శాతం వరకు ఓట్లు పోలయ్యాయని, తెలుస్తోంది. దాదాపు అన్ని పోలింగ్ బూత్‌లలోను పోలింగ్ ఉదయం ఏడుగంటల నుంచి చురుకుగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య మాత్రం ఓటర్లు పెద్ద సంఖ్యలో వచ్చి తమ తమ ఓట్లు వేయలేక పోయారు.

ఇందుకు వారు తమ తమ పనులపైన వెళ్ళడం, అది భోజన సమయం కావడమే గాక, ఆ సమయాల్లో ఎండ కూడా విపరీతంగా ఉండడం కారణం. మొత్తంమీద అధికార జూనాదారం ప్రకారం పురుషుల కంటె స్త్రీలు అధిక సంఖ్యలో ఓట్లు వేయడం ఈ పోలింగ్‌లో ఒక విశేషం. సమస్యలు, వికలాంగులు, గ్రుడ్డివారు, అనేక మంది ఈ పోలింగ్‌లో పాల్గొనడం కూడా గమనార్హం. స్త్రీలు తమ పిల్లలను వంక నెత్తుకుని ఎండను కూడా లెక్క చేయక పోలింగ్ కేంద్రాలకు దూర గ్రామాల నుంచి ఓట్లు వేసేందుకు వచ్చారు.

కొన్ని పోలింగ్ బూత్‌లలోని విశేషాలు:

భోపాలి నియోజకవర్గం కింద వచ్చే బూత్‌లలో, భోపాలి పట్టణంలో ఉన్న ఒక పెద్ద పోలింగ్ బూత్‌లో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల మధ్య పలువురు గ్రుడ్డివారు వచ్చి ఓటు వేశారు. అలాగే మంథెన కేంద్రంలో ఒకరు వేశారు. మునుగోడు నియోజకవర్గం కింద వచ్చే రేగట్టు అనే గ్రామంలో ఏభై మందికి పైగా వికలాంగులు వచ్చి ఓట్లు వేయడం జరిగింది.

అందులోనున్న వారందరూ వారిని తీసి కొని వచ్చిన బంధువుల సహాయ్యముతో ఓట్లు వేశారు. వారి తరపున ఓట్లు వేసిన వ్యక్తులు ఎన్నికల కమిషన్ నిబంధనావళి ప్రకారం ఇందునిమిత్తం ముద్రితమైన పత్రాలలో తమకు అందుబాటైన్లు తమ బంధువులతో ఆ ఓటు వేయ దలిచినట్లు తెలుపుతూ ఆయా బూత్‌ల అధికారుల సమక్షంలో వారి ఇష్ట ఓట్లు వేయడం జరుగుతుంది.

కామన్నపేట నియోజకవర్గం కొరకు ఏర్పాటయిన 90 పోలింగ్ బూత్‌లలోను 19 బూతులు ప్రత్యేకముగా స్త్రీల కొరకు కేటాయించబడినాయి.

ఆయా నియోజకవర్గములు పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లు లూ క్రింద యిస్తున్నాము:—

నల్గొండ

చకిలం శ్రీనివాసరావు (కాంగ్రెసు), పి. రంగారెడ్డి (జనసంఘం), చింతాబాయన్న (ఎస్. ఎస్. పి), పీసాయిల్లమంద (మితవాద కమ్యూనిస్టు), ఆయలవుయా బలరెడ్డి (ఇండి), మన్నెల రామిరెడ్డి (మితవాద కమ్యూనిస్టు),

రామన్నపేట

వడ్డెపల్లి కాశీరాం (కాం), సొగంటి ఎలయ్య మితవాద కమ్యూనిస్టు), వేముల వెంటయ్య (జనసంఘం)

ఆలేరు

ఆ వెడ్డి పున్నారెడ్డి (కాం) పాలెడ్డి చెనారెడ్డి (మితవాద కమ్యూనిస్టు) యాలవల్లి బలిరెడ్డి (ఇండి) బంద్రు నరసింహం (మితవాద కమ్యూనిస్టు), రావుల వెంకటయ్య (జనసంఘం).

భోలగిరి

గొడల్ల అతివారాయణ (జనసంఘం) కొండా లక్ష్మణ్ బాపూజీ (కాంగ్రెసు) అరుబ్ల రామచంద్రారెడ్డి (మితవాద కమ్యూనిస్టు), డొంకా పాపయ్య (స్వతంత్ర పార్టీ) ఉప్పునూతల మల్లేశం (ఇండి) కందాల రంగారెడ్డి (అతివాద కమ్యూనిస్టు) డొంకెన పాపయ్య (స్వతంత్ర పార్టీ).

ఉప్పునూతల పల్లేశం (ఇండి) కందాల రంగారెడ్డి (అతివాద కమ్యూనిస్టు) రావిలక్ష్మి కాంతారెడ్డి (ఇండి)

ఉదయం 8 గంటలకు జనం గుంపులుగా రోడ్లు కూడాలలో చేరారు. పోలీసులు జాగ్రత్తగా పరిస్థితులను చూస్తూ గుంపు లను పంపివేయడం కనబడ్డది.

నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గానికి శ్రీయుతులు మహమ్మద్ యూనుస్ సలీం (కాంగ్రెసు) బి. ధర్మభిక్షం (మితవాద కమ్యూనిస్టు) పి. వెంటూజీరావు (జనసంఘం) ఎం. వెంకట నరసింహారెడ్డి (అతివాద కమ్యూనిస్టు) పోటీ చేస్తున్నారు.

ఈ లోక్ సభ స్థానం క్రింద కుంచే మరో రెండు నియోజకవర్గాలలో 18వ పోలింగ్ జరుగుతుంది.

— ం:o—

పోలింగ్ కేంద్రంవద్ద సమతుల పోట్లాట

మద్రాసు, ఫిబ్రవరి 15: నేటి మధ్యాహ్నం టిట్టిణ మద్రాసులోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద ఎవరు ముందు వోటు చేయాలన్న విషయమై ఇద్దరు మనుషుల మధ్య పోట్లాట జరిగింది. దీనిలో ఇద్దరిని కనుక ముందు తమ వోటు చేయాలని ఇద్దరిలో, భర్త తమను ఎక్కువగా ప్రేమిస్తున్నాడు కనుక తమను ముందు వోటు చేయాలని చిన్నావిడ పోట్లాడుకున్నారు. ఇద్దావిడే ముందు వోటు చేయాలని పట్టుపట్టి నిలబడిన ఇతరులు వీళ్ళు చెప్పినా, చిన్నావిడ తాను తర్వాత వోటు చేయడానికి పస్తానని చెప్ప కోపంతో వెళ్ళి పోయింది.

ఉయ్యూర్లో 80% పోల్

స్వల్ప సంఘర్షణలు వినా ప్రశాంతంగా ఓటింగ్ పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

ఉయ్యూరు, ఫిబ్రవరి 15: ఉయ్యూరు నియోజకవర్గంలో నేడు ఒకటి రెండుచోట్ల స్వల్ప సంఘర్షణలు మినహా మొత్తంమీద పోలింగ్ ప్రశాంతంగానే ముగిసింది. అతితీవ్ర మైన పోటీగా నియోజకవర్గం అనడంచేత ఓట్లు చివరిగానే పోలయ్యాయి. 80 శాతం దాకా పోలై ఉండవచ్చునని అంచనా.

పోలింగ్ పూర్తి అవగానే అనేక గ్రామాలలో పటాకాలాని 'క్రై' అనే నినాదాలు మిన్నంటాయి. కాకానికి మెజారిటీలేని గ్రామాలలో తదితరేక నినాదాలు వినిపించాయి.

పోలీసు బందోబస్తు అత్యంత కట్టుదిట్టంగా ఉండటం వల్ల అనేక చోట్ల అత్యంత ఉద్రిక్తత ప్రదర్శితమైనా పోలింగు అనేది చేయబడుతుందేమోనన్న భయంతో యిరు పార్టీలవారు శాంతించారు. అయినా మధ్యాహ్నం లంకపల్లిలో వోటు చేయటానికి వచ్చిన కొందరిని ఆటకాయించారనే మాటతో కొంత ఘర్షణ జరిగింది అని చెప్పబడుతోంది. ఈ సంఘర్షణలో 8 మందికిదెబ్బలు కూడా తగిలినట్లు తెలుస్తోంది. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేయంగానే పోలీసులు కొంత ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్న మీదట తరువాత పోలింగు ప్రశాంతంగానే జరిగి పోయినట్లు తెలుస్తోంది.

ఈ సంఘర్షణ విషయం తెలియగానే ఉయ్యూరు ప్రాంతం నుంచి కొన్ని లారీల నిండా జనం లంపవల్లి వెళ్ళారు. పోలీసు అధికారులు కూడా అక్కడికి వెళ్ళారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కాకాని కూడా అక్కడికి వెళ్లినట్లు తెలిసింది. పిట్టనిటి పరిణామం వెళ్లిన జనం తిరిగి వచ్చేప్పుడు పీరంకిలాకు సమీపంలో మళ్లీ కొంత ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. కాని మీ రాలు తెలియ రాలేదు.

ఈ ఎన్నిక పోటీ బాగా తీవ్రంగా ఉందని అంతటా చెప్పబడుతున్నా శ్రీ కాకాని గెలుపు ఖాయం అనే చాలామంది చెపుతున్నారు. అయితే ఎంత మెజారిటీ వస్తుందో మాత్రం నిస్సంశయం చెప్పలేకపోతున్నారు.

ఆకునూరు-కపిలేశ్వరపురం

ఉయ్యూరు నియోజకవర్గంలో పోటీ తీవ్రత తెలుసుకోవాలంటే ఆకునూరు, కపిలేశ్వరపురం గ్రామాలలో ఎంత శాతం ఓట్లు పోలైనాయో గమనించాలి. ఈ రెండు గ్రామాల ప్రజలు ఏంతో పట్టుదలతో పోలు చేయించ గలిగిన ప్రతి వ్యక్తిని పోలు చేయించారనే చెప్పాలి.

ఈ రెండు గ్రామాలలో సుమారు 80శాతం ఓట్లు పోలైనాయి.

కపిలేశ్వరపురంలో మొత్తం 3500 ఓట్లకు గాను 3090 ఓట్లు పోలైనాయి. ఈ గ్రామంలో యిది వరకు జరిగిన ఎన్నికలో కాంగ్రెసుకు 250 ఓట్లు మెజారిటీ వచ్చాయని చెప్పబడుతోంది.

ఈ వ్యాయం ప్రముఖ స్థానిక కాంగ్రెసు వాది శ్రీ తాతనేని సుబ్బయ్యదాసు సమక్షం అప్పటింది అని చెప్పిన గ్రామంలో ప్రదర్శితమవుతున్న వాతావరణాన్ని పట్ట ప్రత్యర్థికే బహుశా 200 ఓట్ల దాకా మెజారిటీ రావచ్చునని భావించవచ్చు.

గ్రామంలో ప్రవేశించగానే 'డవున్‌డవున్' కాకాని అనే కేకలు వినిపించాయి. ఇవి ఎవరో పెద్దలు చేసే నినాదాలు కావు. చిన్న పిల్లలు అందులో ఆడుపిల్లలు చేసిన నినాదాలు. ఒక అడుగు ముందుకు వేసేటప్పుటికి "అయిందిలే కాంగ్రెసు పని" "ఇంకేం కాంగ్రెసు" అనే కేకలు వినిపించాయి.

ఆగ్రామం శ్రీ కొల్లిపరసూరయ్య స్వగ్రామం అని తేలింది. శ్రీ కాకానికి బదులు తమకు కాంగ్రెసు టిక్కెట్టు యివ్వవలసిందిగా ఈ నియోజక వర్గానికి శ్రీ సూరయ్య దరఖాస్తు పెట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. టిక్కెట్టు రాక పోవటం వల్ల ఘర్షణకు ముఖ్యులై తీవ్రప్రచారంచేస్తున్నారని చెప్పబడుతోంది. అంతే కాక ఘర్షణ అభ్యర్థి శ్రీ వెంకటేశ్వరరావు బాపనపదిని కూడా ఆ గ్రామమేట. ఆయన కూడా చాలా తీవ్రంగా కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని చెప్పబడుతోంది

ఏమైనా యీ గ్రామంలో ప్రత్యర్థికి వచ్చే మెజారిటీ ఆకునూరులో కాంగ్రెసు అభ్యర్థికి వచ్చే మెజారిటీలో ఏ మాత్రం పోరిక లేదు.

మంటాడ-పమిడిముక్కల

మంటాడలో కూడా "కాకానికి వ్యతిరేక నినాదాలు" వినిపించాయి. ఈ గ్రామంలో పోలింగు మధ్యాహ్నం 2—30 గంటలకు ముగిసింది. మొత్తం 2 వేల ఓట్లలో 1585 ఓట్లు పోలైనాయి. ప్రత్యర్థికే అధికంగా ఓట్లు వస్తాయి అని చెప్పబడుతోంది. ఇక్కడ దాదాపు 76 శాతం ఓట్లు మాత్రమే పోలయాయి. ఇంత తక్కువ మరెక్కడా పోలైనట్లు లేదు.

పమిడిముక్కలలో ఏర్పాటు చేయబడ్డ పోలింగుబూతులలో పైడి ముక్కల, పీరంకిలాకు, మూలెళ్లపల్లి, కొంగలపాలెం గ్రామాల ప్రజలు వోటు చేయాలి. ఇక్కడ మొత్తం 2570 ఓట్లలో 2090 ఓట్లు పోలైనాయి. కాంగ్రెసుకే హెచ్చు ఓట్లు వస్తాయని అనుకొంటున్నారు. ఇక్కడ కాంగ్రెసు వారు ఎక్కువ వచ్చే అధికఓట్లు, మంటాడలో ప్రజలు అభ్యర్థికి వచ్చే అధిక ఓట్లు సరిపోవచ్చు.

చినవోగిరాల-పెదవోగిరాల

ఈరెండు గ్రామాలు గతంలోకమ్యూనిస్టు గ్రామాలు.చిన వోగిరాలలో యిప్పుడు కూడా ప్రజలు అభ్యర్థి పేరిక్కువగావోట్లువచ్చినా పెద వోగిరాలలో కాంగ్రెసు ఆధిక్యం సాధించు కుంది.

ఉయ్యూరు

ఉయ్యూరు గ్రామ 'ఆధిక్యం ఎవరు సాధించుకుంటే గెలుపువారిది' అని మామూలుగా అనుకోవచ్చు. గత ఎన్నికలలో కాంగ్రెసు దాదాపు వెయ్యి ఓట్లు మెజారిటి సాధించిందని చెప్పబడుతోంది. అయితే పోయిన పర్యాయం 60 శాతంకన్నా ఎక్కువ ఓట్లు పోలు కాలేదు. పోయిన పర్యాయం కన్నా ఒక వెయ్య ఓట్లు అధికంగా యీ గ్రామంలో చేర్చబడ్డాయి. ఈ పర్యాయం యీ గ్రామంలో ఓట్లు మొత్తం దాదాపు 7500 అని చెప్పబడుతోంది. అందులో యీరోజు 6000 ఓట్లు పోలైనాయి. సుమారు 80 శాతం ఓట్లు పోలైనాయి. ఇంత ఎక్కువ శాతం పోలు కావటం ఎవరికి అనుకూలమో స్పష్టం కావటం లేదు. కాంగ్రెసువారు 5000 ఓట్లుపోలు కావచ్చు నని అంటే 5500 దాకా కావచ్చు అని భావించారు. ఈ అత్యధిక శాతం బహుశా కాంగ్రెసుకే అనుకూలం కావచ్చు.

మొత్తంమీద శ్రీ కాకాని ఎంతో కొంత మెజారిటీతో గెలుస్తాడని నియోజకవర్గ ప్రజలలో అధిక సంఖ్యాకులు చెప్పుకుంటున్నారు.

కంకిపాడు

ఉయ్యూరు నియోజకవర్గంలో గెలుపు పోలింగు శాతందాకా ఉండవచ్చునని భావించ బడితే కంకిపాడు నియోజకవర్గంలో 75 శాతం మాత్రమే పోలైనాయి అని అంచనా వేయబడుతోంది. కంకిపాడుగ్రామంలో మాత్రం 78 శాతం పోలయినట్లు లెక్క వేయబడింది. మొత్తం 3600 ఓట్లలో 2650 ఓట్లు పోలైనాయి. కాని యీ నియోజకవర్గంలో ఒక గ్రామంలో పోలైనంత ఎక్కువ శాతం బహుశా మరెక్కడ ఉండదేమో. ఉప్పులూరు గ్రామంలో 95శాతం ఓట్లు పోలైనట్లు అధికార వర్గాలద్వారా తెలిసింది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అక్కినేని భాస్కరరావు గెలుపు ఖాయంగానే చెప్పబడుతోంది.

ఈ నియోజకవర్గంలో ఉదయం పోలింగు కొంతమందకొడిగా నడిచింది. అందుమూలాన సాయంత్రం 5 గంటలయేటప్పటికి చాలా వోటర్లు ముఖ్యంగా స్త్రీ వోటర్లు 'క్యూలో' మిగిలిపోయారు. వారంతా వోటు చేయడానికి మరో 2 గంటలకాలం పట్టింది.

కాని పార్లమెంటు సీటుకు పోటీ చేస్తున్న అభ్యర్థుల విషయమై ఎవరూ ఎలుకున్నట్లేం కనిపించలేదు.

పాలకొల్లు

పాలకొల్లు అసెంబ్లీ నియోజకవర్గం వోటర్లలో ఎన్నికలంటే అంత ఉత్సాహం అగుపించలేదు. అక్కడక్కడ అతి స్వల్ప మైన తుపులు మినహా ఎన్నికలు ప్రశాంతంగానే కొనసాగినవి.

65 శాతం వోట్లు పోలయినట్లు తెలుస్తోంది.

నరసాపురం

నరసాపురం తాలూకాలోని మూడు నియోజకవర్గాలలోను ఉదయం 10 గంటల వరకు పోలింగు మందకొడిగా సాగింది. అయినా 70 శాతం వోట్లు పోలయినవని అంచనా. అంగీలు పుచ్చర్లు బాగా వోటు హక్కును వినియోగించారు.

కొత్తపార్లమెంట్ సమావేశాన్ని మే మొదటివారంలో జరపాలి

ఆర్థిక మంత్రి శచీంద్ర చౌధురి సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:

బిడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించిన 75 రోజులలో ఆమోదించవలసివున్నది కనుక కొత్త లోక్‌సభను మే మొదటి వారంలో సమావేశపరచి, బడ్జెట్‌ను ఆమోదించేటంత వరకు - జూన్ లేదా జూలై వరకు కొనసాగించాలనీ అందువల్ల ఎన్నుల తాత్కాలిక సేకరణ చట్టాన్ని సవరించవలసిన అవసరం ఉండదనీ ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురి సూచించినట్లు తెలుస్తోంది.

1962లో మాదిరిగా యీ మారు జరిపితే, ఏప్రిల్ 10వ తేదీనాటికి కొత్త మంత్రివర్గం ఏర్పడాలి. ఏప్రిల్ 17వ తేదీ కొత్త పార్లమెంటు సమావేశం కావాలి.

ఇలా అయితే ఎన్నుల తాత్కాలిక సేకరణ చట్టంలోని నిబంధనలకు లోబడి బడ్జెట్‌ను 75 రోజులలోగాఆమోదించవలసి ఉన్నదికనుక బడ్జెట్‌పై చర్చకు తగినంత వ్యవధిని యివ్వేందుకువీలుగా బడ్జెట్‌ను పార్లమెంటుసమావేశం నాడుగాని ఆ మరునాడుగాని ప్రతిపాదించవలసి ఉంటుంది.

అయితే కొత్తప్రభుత్వం యింత స్వల్ప వ్యవధిలో కొత్త బడ్జెట్‌ను ప్రతిపాదించడం కష్టమని భావిస్తున్నారు. పైగా వాల్గాన ప్రణాళికపై కూడా పార్లమెంటులో చర్చ జరగవలసి ఉంది.

కొత్త సభ్యులు ప్రమాణస్వీకారం చేసిన మరునటి రోజువారానికి మే 15వ తేదీకి లోక్‌సభ సమావేశాన్ని వాయిదా వేయడం మంచిదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మాదించింది.

ప్రస్తుత పార్లమెంటులోని నాలుగు నెలల బడ్జెట్‌పద్దులపై వోటు తీసుకోడానికి అర్థిక శాఖ సుముఖంగానున్నట్లు తెలుస్తోంది. 1952లో నాలుగునెలల పద్దులపై వోటింగు తీసికొన్నారు. కొత్త పార్లమెంటు మే 13నుంచి ఆగస్టు 12 వరకు సమావేశం జరిపింది.

ఓటుకు 15 రూపాయలు

కేరళలో కరపత్రం

తిరువేంద్రం, ఫిబ్రవరి 15: పట్టాంబి శాసనసభ నియోజకవర్గంలో ఒక కరపత్రం పంపిణీ చేయబడినట్లు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాదునుంచి ఒక లేఖ రావడంమినహాయించి ఇక్కడఎన్నికల కార్యాలయానికి అభ్యర్థులనుంచి కాని, పార్టీలనుంచి కాని ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని అధికార ప్రతినిధి ఎల్లా తెలుస్తున్నది. ఈ కరపత్రానికి సంబంధించిన విషయం అధికారుల దర్యాప్తుకు పంపబడినట్లు ఆయన తెలిపారు.

"వోటుకు 15 రూపాయలు ఎన్నికల కార్యకర్తల సంఘం జిందాబాదు, అని ఈ కర పత్రంపై మళయాళంలో ముద్రించబడింది. ఇది ఎక్కడ ముద్రించబడినదీ తెలియలేదు.

కేరళలో 8336 పోలింగ్ బూత్‌లు కలవు. మొత్తం వోటర్ల సంఖ్య 86,16,696. వీరిలో20,834మందిపై నికదళాలలోకలరు.

లంగ్లెవద్ద 12 మంది గస్తీ సైనికుల మృతి

మిజోదుండగులదాడి ఫలితం

షిల్లాంగ్, ఫిబ్రవరి 15: గత శుక్రవారం నాడు మిజోకొండలలోని లంగ్లె సబ్‌డివిజనులో వున్న పక్‌పుయ వద్ద గస్తీ దళంపై ఆకస్మికంగా దాడి చేసి, అన్ని వైపులనుంచి కాల్పులు జరిపారని ఈ వార్తలు తెలుపుతున్నవి. భద్రతాదళాలు ఎదురు కాల్పు జరిపినవని, గంటసేపు జరిగిన ఈ సంఘర్షణలో కొంతమంది మిజో దుండగులు కూడా మరణించడం, గాయపడడం జరిగిందని ఈ వార్తలు తెలిపినవి.

స్వతంత్ర పార్టీ కార్యకర్త హత్య

గుజరాత్‌లో సంఘటన

జాంనగర్, ఫిబ్రవరి 15—స్వతంత్ర పార్టీ కార్యకర్త శ్రీ భంజిభాయ్ పటేల్‌పై శుక్రవారం 20 మైళ్ల దూరంలో గల ధవుతార్‌పూర్‌వద్ద మొన్నటిరోజున కొంత మంది వ్యక్తులు పాత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. భంజిభాయ్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ధవుతార్‌పూర్ గ్రామంలో బహిరంగ సభ నుంచి వస్తుండగా ఆరుగురు వ్యక్తులు తన కుమారుణ్ణి కత్తితో పొడిచారని ఆయన ఫిర్యాదు చేశారు. పొడిచినవారు పోటీ రాజకీయ పార్టీవారని ఆయన పేర్కొన్నారు. పోలీసులు ఆరుగురిని కస్టడీలోకి తీసుకున్నారు.

మంత్రి శ్రీ రఘురామయ్య

గుంటూరు, ఫిబ్రవరి 15— కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారి ఆరోగ్యం దారుణ కుదటుపడినట్టే. అయితే ఇంకో మూడు వారాలుగురోజులు విశ్రాంతి అవసరమని వైద్యులు సలహా చెప్పారు. తమిళ 19నుంచి తన నియోజకవర్గంలో పర్యటించాలని అనుకున్నారు.

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి నిన్న ఉదయం వారిని కలుసుకున్నప్పుడు కాంగ్రెసు అభ్యర్థుల విజయంపట్ల ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇన్నర్ మంగోలియాలో మావోభృత్యులకు పరాజయం

పలుచోట్ల ఇంకా ఇరువర్గాల మధ్య సంకుల సమరం సాగుతున్న వైనం

టోక్యో, ఫిబ్రవరి 15:

ఇన్నర్ మంగోలియాలో మావో అనుయాయులకు ఘోర పరాజయం సంభవించినట్లు టోక్యోకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఎర్రసైన్యంలోనిమావోవ్యతిరేకులకు,మావో అనుయాయులకుమధ్య22నుంచిరకపోరాటంలో కూడిన పోరు యిక్కడ సాగుతున్నది.

ఈ రెండు వర్గాల మధ్య ఏదో ఒకఒప్పందం తేలనే ప్రజలుట్టం కొన్ని పార్టీ సంస్థలు చేస్తున్నాయి. కాని పోరు యింకా సంకులసమరంగా సాగుతూనే ఉన్నది.

అసోసియేటెడ్ ప్రెస్ పత్రిక విలేకరి పంపిన వార్తల్లో సుమారుగా ఇంగ్లాండ్ లండన్ రాజధాని నగరంలో మావో అనుయాయులపై జిల్లా పైనిలాకారి ఘన విజయం సాధించారు.

ఇన్నర్ మంగోలియాలో మావో వ్యతిరేకుల విజయాన్ని పెకింగ్ వాల్‌పోస్టర్లు పేర్కొన్నాయి.

దక్షిణ రైల్వే

నోటీసు

రైళ్ల రాకపోకల వివరాలు మార్పు చేయబడుతున్న కారణమున నెం: 612 విల్లుపురం మద్రాసు ప్యాసింజరు రైలు 45 నిముషములు ఆలస్యముగా విల్లుపురంలో బయలుదేరి, మద్రాసు ఎగ్మూరుకు లేటు 19.2.67 అదివారమునాడు 15 నిముషములు ఆలస్యముగా అనగా మధ్యాహ్నము 12—50 గంటలకు చేరుకొనును.

		గం.ని.
విల్లుపురం	బయలు వేళ	6—55
తిండివనం	చేరు వేళ	7—56
	బయలు వేళ	8—01
వెంగల్పట్టు	చేరు వేళ	10—25
	బయలు వేళ	10—50
తాంబరం	చేరు వేళ	12—00
	బయలు వేళ	12—05
మద్రాస్ ఎగ్మూరు	చేరువేళ	12—50

మార్గ మధ్యములోని స్టేషనుల రాకపోకల వేళలు ఆ యా స్టేషన్ మాస్టర్లను అడిగి తెలిసికొన వచ్చును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్,
మద్రాసు—3.

నెల్లూరు జిల్లా పరిషత్తు

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా పరిషత్తు యాజమాన్యం క్రిందయుండు పైనమ్నాళ్లకు సుమారు రూ. 50,000 విలువగల సోషల్ స్టడీసు (మేపులు) పటములు, చార్టులు సప్లయి చేయుటకుసీల్డు టెండర్లు 1966—67వ సం. తేది. 23—2—67 సా. 5 గం. వరకు నెల్లూరుజిల్లా పరిషత్తు కార్యాలయములో సెక్రటరీగారిచేతికుసమర్పింపబడును. టెండరు సీల్డు కవరుపై "1966—67కు సెకండరీ స్కూళ్ల పటములు మరియు చార్టుల టెండర్సు" అని సమాదు వ్రాయిన కవరు నెల్లూరు జిల్లా పరిషత్తు సెక్రటరీగారికి పై నిర్ణయించబడిన తేదీలోగా చేరునట్లు పంపవలయును. టెండరు వివరములు ప్రతి1 కి రు. 5/—అ చొప్పున జిల్లా పరిషత్తు ఫండుకు బజానాలోగాని, ఆఫీసులోగాని, చెల్లించి దరఖాస్తుపెట్టి ఆఫీసు పనిచేయు వేళలయందు టెండరు వివరములను పొందవచ్చును. టెండరులో మేపులు, చార్టులు సాంపిలులు తీసుకొని రావలయును. సదరు శాంపిలు నిపుణులచే 24.2.67 తేదీ పరీక్షింపబడి సెలక్టు చేయబడును.

(సం.) పి. కృష్ణరావు.
సెక్రటరి, నెల్లూరు జిల్లా పరిషత్తు

మద్రాస్ హైకోర్టుఆర్బిట్రేటర్

(బరిజనల్ జూరిస్‌డిక్షన్)

1956కంపెనీ చట్టం విషయంలోను & హోప్ ప్రోథాం టుబాకో కంపెనీ లిమిటెడ్ (లిక్విడేషన్‌లోవున్న కంపెనీ) విషయంలోను ఒ. పి. నెం. 148 ఆఫ్ 1959 లో కంపెనీ దరఖాస్తు నెం. 26 ఆఫ్ 1967

పీటుపు నోటీసులు పంపుటకై అనుమతి దరఖాస్తు

పై కంపెనీ ఆఫిషియల్ లిక్విడేటర్, పై కంపెనీ తరపున దాఖలైన పై దరఖాస్తు షెడ్యూలులో తెలుపబడియున్న 22 కంట్రిబ్యూటర్లనుండి వారు చెల్లించని షేర్ కాపిటల్ బాకీ క్రింద చూపించుచూ అదేశించి పీటుపునోటీసు పంపుటకు అనుమతి కోరుచున్న పై దరఖాస్తు 3—3—1967 శుక్రవారం ఉ. 10—45 గంటలకువిచారించుటకు కోర్టు వారు నిర్ణయించినట్లు ఈ నోటీసు ప్రకటించడమైనది.

గంటల పంచాంగం

శ్రీ పరాభవనామ సం. మాఘ శుద్ధ సప్తమి
1967 వ సం. ఫిబ్రవరి 17 శు. శుక్రవారం
శు: సప్తమి: ప. 8—53, కృత్తిక: పూర్తి, వర్జ్యం: సా. 6-16 మొదలు 8—1 వరకు.

1967 సం. ఫిబ్రవరి 18 శనివారం, శు. అష్టమి: సా. 10—9, కృత్తిక: ఉ. 7.22, వర్జ్యం: రా 12.20 మొదలు 2.2 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరాభవనామ సం. మాఘ శుద్ధ సప్తమి
శుక్రవారం

చైనాలో పోరాటం

చైనాలో పోరాటం విచిత్రంగా సాగుతున్నది సైన్యం అంతా మావో వెక్కిన ఉన్నదని కొన్ని వార్తలు. చైనా సైన్యంలో చీలికలు ఉన్నాయని మరికొన్ని వార్తలు వస్తున్నాయి. చైనా సైన్యంలో సుప్రసిద్ధులైన నాయకులను మావోవర్గం బ్రష్టు పట్టించడం జరుగుతున్నదిగాని, వారి వలుకుబడిని దేశంలో నేడు, సైన్యంలో అన్న విషయం అనుమానాస్పదంగా ఉంది. టిబెట్‌లో, ఇన్నర్ మంగోలియాలో, ఇంకా ఇతరమైన కొన్ని రాష్ట్రాలలో జరుగుతున్నట్లు చెప్పబడుతున్న విషయాలను గురించి వస్తున్న వార్తలనుబట్టి మావో ఎవిగాని, మావో అనుయాయుల పని గాని అంత సుఖకరంగా ఉన్నట్లు తోచదు. దీనికి తోడు రెడ్ గార్డులవిషయంలో డా-ఎన్-లై వర్గం వైఖరిగూడా మావో వర్గానికి అనుకూలంగా ఉన్నట్లు చెప్పలేము

చైనా కమ్యూనిస్టులలో రెండు వర్గాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకవర్గం మావో లిన్‌పియావోలది, ఇటీవలి దాకా అజ్ఞాతంగా ఉంటూ వచ్చిన మావో భార్యగూడా ఈ వర్గం నాయకత్వ స్థానంలోనికి వచ్చారు రెండోవర్గం షావోచి, టెంగ్ హింగ్‌లది ఇది మావోకు విరోధివర్గం. మూడో వర్గం డా-ఎన్-లై వర్గం. ఇప్పుడు డా-ఎన్-లై వర్గం గోడమీద పిల్లి వాటంగా ఉంటూ, ప్రస్తుతానికి మావోను కొన్ని విషయాలలో బలపరుస్తూ. కొన్ని విషయాలలో వ్యతిరేకిస్తూ ఉంది.

ఈ మూడు వర్గాలమధ్య సాగుతున్న పోరాటమే ఇప్పుడు చైనాలో పోరాటం ఈ పోరాటంలో ఇంతవరకు మావో వర్గానిది పైచేయిగా ఉన్నట్లు బయటికి వస్తున్న వార్తల వలన తెలుస్తున్న విషయం అయితే అవతలివర్గం తాలూకు. అనగా షావోచీవర్గం తాలూకు వార్తలు అంతగా తెలియడంలేదు పెకింగ్ రెడ్ గార్డులు మొదలైన వాళ్లు చేస్తూఉన్న పోస్టర్లు ఇంకా ఏవో చెదురు వార్తలు తప్ప ఇతర ప్రచార సాధనాల మూలంగా ఈ వర్గానికి సంబంధించిన వార్తలు అంతగా అందడంలేదు ఇది ఒక విచిత్రమైన విషయంగానే చెప్పవలసి వస్తుంది. అయితే చైనాకు సంబంధించి సంతోషపడటానికి విచిత్రం కాని విషయం ఏమీ లేదు

ఎందు చేతనంటే చైనా "దీక్షయాత్రల దేశం" మాంచెస్టెక్ దీక్షయాత్రలు చేశారు షావో వర్గానికి చైనా సరిహద్దు రాష్ట్రాలలో బలంఉన్నట్లువస్తూ ఉన్న వార్తలు సరిహద్దులలో ఉన్న రాష్ట్రాలలో మావో వ్యతిరేక వర్గం ప్రాబల్యం అధికం పుతూఉన్న సంగతి ఇక్కడ మనిందవలసి ఉంది

అందువల్లనే మావో ఇప్పుడు దేశంలోను, సరిహద్దులలోను యుద్ధం తప్పదనే పద్ధతిలో వ్యవహరించడం గోచరిస్తూ ఉన్నది. అంటే అయిన ఎత్తుగడల ప్రకారం రాజకీయంగా వ్యవహారాలను నడిపించవలసిన దశ దాటి, అది యుద్ధదశలో పడుతున్నది అయినకు ఈ రెండుదశలు ఒక్కటే ఇది ఒకటి; ఇంకొకటి దానియొక్క విస్తరణ: అంతే

వ్లాడీవాస్టాక్ దగ్గర సంఘటనలను దాదాపు ఈ దృష్టిలోనే ఇప్పుడు అర్థం చేసుకోవలసి ఉంటుంది ఇందుకు ఇంకో ఉపపత్తిని కూడా చూపించవచ్చు ఇంతవరకు షావో వర్గాన్ని అనేక విధాలుగా అణిచివేస్తూ ఉన్న శ్రీ చౌ-ఎన్-లై ఒక్కరోజున హఠాత్తుగా తమ వాగ్ధోరణిని రష్యా మీదకు మళ్ళించారు రష్యా "సిద్ధాంత విరోధులను" దండించవలసిన బాధ్యతచైనాదే నన్న ఒక విచిత్రధోరణిని అయన తమ ప్రసంగంలో వ్యక్తంచేసి ఉన్నారు. ఇట్లా ఈ చైనా పోరాటం విచిత్ర పరిణామాలకు దారి తియ్యగలిగిందనటానికి ఉదాహరణలు ఉంది బిటన్‌లో రష్యా ప్రధాని కోసిగిన్ - చైనాతో తమ వివాదాన్ని గురించి చెప్పిన మాటలు మూలంగా ఈ వ్యవహారంలో రష్యా ఏ మాత్రం మున్నూ తొందర పడబోవడం లేదని విశదం అయినట్లయింది పండి బిగువుచేత. ఇంకా ఇతరమైన పద్ధతులచేత చైనాను అదుపుకు తీసుకు రావాలని రష్యా యత్నిస్తున్నట్లు అర్థం చేసుకోవలసి వస్తున్నది. పైకి చైనాలోని శుద్ధతివర్గం డాంబికంగా కనిపిస్తూఉన్నా రష్యా రాయబారి కార్యాలయంపై ముట్టడిని తొలగించడం ఇప్పటి ఒక విశేషంగా పేర్కొనాలి కాబట్టి చైనాలో పరిస్థితి, చైనా వ్యవహారము ఇప్పుడుఉద్ధృతంగా నిర్వహింపబడుతూ ఉన్నది.

అందువల్ల ఈ వ్యవహారం తేలికగా తేలే వ్యవహారం కాదని, ఏమి తేలడానికి అయినా కాలం పడుతుందని మాత్రమే చెప్పగల పరిస్థితి ఇప్పుడు నెలకొనివుంది

—:o:—

నల్లగొండలో ఒక వ్యక్తికి కత్తిపోట్లు

పోలింగ్ నిలిపివేత: ఉదయగిరినియోజకవర్గంలో సంఘటన

నెల్లూరు, ఫిబ్రవరి 16—నెల్లూరు జిల్లాలోని ఏడు నియోజక వర్గాలలో నిన్న పోలింగ్ జరిగింది. ఉదయగిరి నియోజక వర్గంలోని నల్లగొండ గ్రామంలో కొట్లాట జరిగినట్లు ఇక్కడకు తెలియ వచ్చింది. ఒక వ్యక్తి కత్తిపోటుకు గురి అయ్యాడు. నల్లగొండబూత్‌లో మధ్యాహ్నం వేళ పోలింగ్‌ను నిలిపివేశారు. ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. (స్వవి.)

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : సంగారెడ్డి నియోజకవర్గంలోని చిట్కుల్ గ్రామంలో కాంగ్రెస్ లక్ష్మీ జీవుకారుడు రాంరెడ్డి [illegible] ప్రమేయంతో [illegible] జరిగింది

జైపూర్ పట్టణ నియోజకవర్గాలలో తక్కువ ఓట్లు పోలు

జైపూర్, ఫిబ్రవరి 16 : జైపూర్ సిటీలోని వాలుగు శాసనసభా నియోజకవర్గాలలో నిన్న జరిగిన పోలింగ్, రాజస్థాన్‌లో మరి పెక్కు శాసనసభా నియోజకవర్గాలతోకంటే చాలా తక్కువగా ఉన్నదని నేడు అధికార యుతమైన అంచనాలవల్ల తెలియవచ్చింది.

మహారాణి గాయత్రీదేవి (స్వతంత్ర) రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి, శ్రీ దామోదర్‌లాల్ వ్యాస్ పోటీ చేస్తున్న టోంక్ జిల్లాలోని పాల్పు రాలో 75.6 శాతం వోట్లు పోలు అయినాయి. ఇక్కడ 60105 మంది వోటర్లలో 45462 మంది తమ వోటును వేశారు.

జైపూర్ సిటాలోని వాలుగు నియోజకవర్గాలలో ఈ క్రింది విధంగా వోట్లు పోలయినాయి. హవామహల్ 45.08 శాతం, బ్రాహ్మణ్ జార్—59.1 శాతం, కిషన్‌పోల్—56.75 శాతం, గాంధినగర్—55.71 శాతం.

ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా పోటీచేస్తున్న ఉదయపూర్ నియోజకవర్గంలో 68 శాతం వోట్లు పోలయ్యాయి. మహారావల్ లక్ష్మణ్‌సింగ్ (స్వ.) పోటీచేస్తున్న డుంగార్‌పూర్‌లో 73.34 శాతం పోలింగ్ జరిగింది. రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ భికాభాయ్ పోటీచేస్తున్న సన్వారాలో 73.89 శాతం, కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీరాజ బహదూర్ పోటీచేస్తున్న భరత్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని దోల్పూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 64.8 శాతం వోట్లు పోలయ్యాయి.

కలకత్తాలో ఇండిపెండెంట్ అభ్యర్థి ఉపసంహరణ

కలకత్తా, ఫిబ్రవరి 16—కలకత్తాలోని బారా బజార్ అసెంబ్లీ నియోజక వర్గం ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న శ్రీరాజేంద్ర ప్రసాద్ తుల్సియాన్ అభ్యర్థిత్వాన్ని ఉప సంహరించుకొన్నారు. పశ్చిమ బెంగాల్ వ్యవసాయ మంత్రి శ్రీ డి. బసు కూడా ఇదే నియోజక వర్గంనుంచి పోటీ చేస్తున్నారు. ఆయనకు అనుకూలంగా శ్రీ తుల్సియాన్ ఉపసంహరణ సంభవించింది. శ్రీ బసు ఇప్పుడుమరి అయిదుగురి పోటీని ఎదుర్కొనవలసివస్తుంది.

8 రాష్ట్రాలలో తొలిరోజు పోలింగ్ తీరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : నాలుగవ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దేశంలోని ఎనిమిది రాష్ట్రాలలోను ఒక కేంద్రపాలిత ప్రాంతంలోను నిన్న పోలింగ్ చురుకుగా, ముమ్మరంగా క్రమబద్ధంగా ప్రశాంతంగా జరిగింది. చెదురు మదురు సంఘటనలు మినహా చెప్పుకోదగిన అల్లర్లు జరుగలేదు. మహిళలు అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు సమధికోత్సాహంతో హాజరు కావడం ఎన్నదగిన విశేషం

మద్రాసు రాష్ట్రంలో నిన్న వివిధ నియోజకవర్గాలలో జరిగిన పోలింగ్‌లో 75 శాతం వోట్లు పోలయినట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

13 లోక్‌సభ స్థానాలకు, 75 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరిగింది. మిగిలిన 26 లోక్‌సభ స్థానాలకు, 156 శాసనసభ స్థానాలకు 18, 21 వ తేదీలలో పోలింగ్ జరుగుతుంది.

నిన్న నగరంలో ట్రిప్లికేన్, సైదాపేట, ఎగ్మూరులలో పోలింగ్ ముమ్మరంగా జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకే 75 శాతం వోట్లు పోలయినాయి. మిగిలిన 8 శాసనసభ నియోజక వర్గాలలోను 60—75 శాతం మధ్య పోలయినాయి. 1962 ఎన్నికలలో కంటే ప్రస్తుతం ఎన్నికలలో పోలింగ్ ఎక్కువగా ఉన్నదని నగర ఎన్నికల రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాలలో రాళ్లు రువ్విన కొద్ది పాటి సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగానే జరిగిందని పోలీసువర్గాలవారు పేర్కొంటున్నారు. నిన్న జరిగిన పోలింగ్‌లో 304 మంది అభ్యర్థులు పోటీ పోస్తున్నారు.

గోబిచెట్టిపాలెం పార్లమెంటు నియోజకవర్గంలోను, అందులోని ఆరు శాసన సభ నియోజక వర్గాలలోను 85 శాతం పైగా వోట్లు పోలయినాయి. కేంద్ర మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంపై పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి పోటీ చేస్తున్నారు. శ్రీ కామరాజ్ పోటీ చేస్తున్న విరుధునగర్‌లో 75 శాతం వోట్లు పోలయినట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

తంజావూరులో మధ్యాహ్నం ఒంటిగంట వరకు 30 శాతం వోట్లు మాత్రమే పోలయినట్లు తెలుస్తున్నది. అయ్యడియంలో లోక్‌సభ స్థానానికి శ్రీ ఎల్. వెంకట్రామన్ పోటీ చేస్తున్నారు.

మైసూరు

మైసూరు రాష్ట్రంలో పోలింగ్‌లో పాల్గొనడంలో గ్రామీణ ప్రాంతాల వారు సమధికోత్సాహాన్ని ప్రదర్శించగా, పట్టణ ప్రాంతాలలో అపదాసీన్యం వ్యక్తమైనదని అధికారులు పేర్కొన్నారు. ఏవో కొద్ది పాటి చెదురుమదురు సంఘటనలు మినహా ఇస్తే పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. బెంగుళూరు జిల్లాలోని చెన్నపట్టణ టవున్‌లో పోలింగ్ కేంద్రంపై రాళ్లు రువ్వగా పోలింగ్ 45 నిముషాలు నిలుపుదల చేయడం జరిగింది. పోలీసులు లాఠీఛార్జీలుచేసి మూకలను చెదరగొట్టారు. నలుగురికి గాయాలు అయినాయి. ఓదర్ పట్టణంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

నిన్న జరిగిన ఎన్నికలలో ఆరుగురు మంత్రులు, ముగ్గురు ఉపమంత్రులు ప్రతిపక్ష నాయకుడు తదితర ప్రముఖులు పోటీ చేస్తున్నారు. కాంగ్రెసు అన్నిస్థానాలకు పోటీ చేసింది.

గుజరాత్

నిన్న గుజరాతు రాష్ట్రంలో ఎనిమిది లోక్‌సభ స్థానాలకు జరిగిన పోలింగ్ చురుకుగా సాగింది. 60 శాతం వోట్లు పోలయినట్లు తెలుస్తున్నది. ఉదయం అధిక సంఖ్యతో వోటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు

రాజస్థాన్

రాజస్థాన్‌లో నాలుగవ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నిన్న జరిగిన పోలింగు ప్రశాంతంగా ఉన్నది. వోటర్లు అధిక సంఖ్యాకంగా పాల్గొని క్రమశిక్షణతో వ్యవహరించారు. జైపూర్ నగరంలో వెలుపలి ప్రాంతాలకంటే పోలింగ్ అధికంగా ఉంది. ఇక్కడ నుంచి పోటీచేసే గాయత్రీదేవి పోటీ చేస్తున్నారు. నగరం లోపలి ప్రాంతంలో 70 శాతం, వెలుపలి ప్రాంతంలో 50 శాతం వోట్లు పోలయినట్లు అంచనా వేస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా పోటీ చేస్తున్న ఉదయపూర్ నియోజక వర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. 60 నుంచి 80 శాతంవరకు వోట్లు పోలయినట్లు అంచనా వేస్తున్నారు. ఉదయపూర్ నియోజకవర్గంలోని కొన్ని పోలింగ్ బూత్‌లలో మహిళలు పురుషులకంటే అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఒక పోలింగ్ బూత్ పరిధిలోని భూపల్‌సింగ్ ప్రథమంగా వోటు చేశారు.

ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మార్వు శాసన సభ నియోజకవర్గంలో 60 నుంచి 80 శాతం వోట్లు పోలయినట్లు అనధికార వర్గాల అంచనా. ఇక్కడనుంచి రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ దామోదర్‌లాల్ వ్యాస్‌తో మహారాణి గాయత్రీదేవి పోటీ చేస్తున్నారు. నిన్నటి ఎన్నికలలో 11 మంది క్యాబినెట్ మంత్రులు, పలుగురు ఉప మంత్రులు పోటీ చేస్తున్నారు. పాకిస్తాన్ సరిహద్దులోని బార్మార్, జైసల్మేర్ జిల్లాలలో గ్రామీణులు పోలింగు కేంద్రాలకు ఒంటెలపై ప్రయాణంచేసి వచ్చారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామ్‌కిషోర్ వ్యాస్ పోటీ చేస్తున్న కోటు నియోజక వర్గంలో 60 శాతం వోట్లు పోలయినట్లు అంచనా.

మహారాష్ట్ర

మహారాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 102 శాసన సభ స్థానాలకు నిన్న పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎక్కడా అల్లరులు జరిగిన వార్తలు గత రాత్రి 8 గంటలవరకు తెలియరాలేదు. అయితే కొన్ని జిల్లాలలో దొంగ వోట్లు వేసిన సంఘటనలు 15 ఉన్నట్లుగా తెలియవచ్చింది. సోలాపూర్ జిల్లాలో దొంగ వోట్లు వేసిన సంఘటనలు 10 ఉన్నాయి. ఈ సందర్భంలో ఒకరిని అరెస్టు చేయడం జరిగింది. పోలింగ్ చురుకుగా సాగిందని, క్రమబద్ధంగా ఉన్నదని మహారాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి పేర్కొన్నారు. కొన్ని పోలింగ్ బూత్‌లలో మహిళలు అధిక సంఖ్యలో వోటింగ్‌లో పాల్గొన్నారు. ఫిబ్రవరి 23 నాటికి శాసన సభ స్థానాల లెక్కింపు, 24 నాటికి పార్లమెంటు స్థానాల లెక్కింపు పూర్తి అవుతుందని డిప్యూటీ ఎన్నికల కమిషనర్ శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు. మహారాష్ట్రంలో నిన్న మొత్తంమీద 70 శాతం వోట్లు పోలయినాయి.

మణిపూర్

మణిపూర్ రాష్ట్రంలోని ఒకలోక్‌సభ స్థానానికి, 20 శాసనసభ స్థానాలకు నిన్న ఎన్నిక జరిగింది. ఎక్కడా 9 శాసన సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగాను చురుకుగాను ఎట్టి సంఘటనలు లేకుండా జరిగింది.

పోలింగ్ వింతలు

రామరాజ్ మాతృశ్రీచే వోటు

విరుదునగర్, ఫిబ్రవరి 15 : కాంగ్రెసు లధ్యక్షుడు శ్రీ కామరాజ్ తల్లి 90 సంవత్సరాల వృద్ధురాలు శ్రీమతి నాగమ్మాల్ అమ్మాళ్ నేటి మధ్యాహ్నం వోటుచేశారు. కామరాజ్ చిన్న చెల్లెలు శ్రీమతి నాగమ్మాల్ వెంటవెళ్లి ఆమె వోటు చేశారు.

ముసిరిశేలో వోటు చేయటానికి వచ్చిన ఒక గుడ్డి స్త్రీని ఆమె కుమారుడు పోలింగ్ కేంద్రం వద్దకు మోసుకువెళ్లారు.

పెళ్ళి హడావిడి వల్ల ఓటింగ్‌పై చిన్నచూపు

బికనీరుబిర్లాలో లోకసభనియోజక వర్గంలోని మెహిపుర్ పోలింగ్ కేంద్రంలో నేటి మధ్యాహ్నందాకు ఎవరూ వోటు చేయ లేదు. ఒక పెళ్లి సందర్భంలో గ్రామం మొత్తము హడావిడిగా ఉండటమే దీనికి కారణం.

ఒక ఓటరుకు రెండు ఓట్లు

ఢిల్లీలోని ఒక వోటరుకు రెండు నియోజకవర్గాల బాలెట్ పత్రాలు అందినట్లు ఆరోపణ వచ్చింది.

పత్రికావిలేఖరుల గోష్ఠిలో మీనా జన సంఘ అభ్యర్థుడు శ్రీ మదన్ విలేఖరులకు చూపారు. అయితే ఆ పత్రాలు సంపజేసిన కుటుంబ మాత్రం అయిన ప్రదర్శించలేదు. గుడ్డిస్థాల పిలాటాపలవ ఇదిజరిగి ఉండవచ్చునని, దీనిని తాము ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు.

మద్రాసులో 11 దొంగ ఓట్ల కేసులు

మద్రాసులో నేడు ఏడు గంటలసేపు జరిగిన పోలింగ్‌లో 11 దొంగవోట్ల కేసులు పట్టుకున్నట్లు పోలీసుకమీషనర్ శ్రీ సింగారివేలు నేడు పేర్కొన్నారు. వీటిలో పలుగురు స్త్రీలకు చెందినవని ఆయన అన్నారు. నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని, నైట్‌కర్ఫ్యూ సమయంలో పోలీసు వాహనాలతో నగరంలో గస్తీ తిరిగారనికూడా ఆయన అన్నారు.

హరిద్వార్‌లో రంగుల దృశ్యం

హరిద్వార్‌లోని పోలింగ్ కేంద్రంలో రంగు రంగుల దృశ్యాలు కనిపించాయి. ఇచ్చట అనేక పోలింగ్ కేంద్రాలకు కనీవినరంగు వస్త్రాలు ధరించిన వేలాది సాధువులు వోటింగ్ చేయడానికి వచ్చారు. మారుమూలల ప్రజలు నేడు వులు వాంఛిస్తూ, బాజాభజంత్రీలతో వోటు చేయడానికి తరలివచ్చారు.

అలహాబాద్‌లో వో వృద్ధవనిత తన మునిమనుమడి భుజాలపై ఎక్కి వోటింగ్‌చేయటానికి వచ్చింది. తన కర్తవ్యం నెరవేర్చటానికి పట్టుబట్టి ఆమె వోటు చేయటానికి వచ్చింది.

జైపూర్ విశేషాలు

జైపూరులో నేడు జరిగిన పోలింగ్‌లో స్త్రీలు ముందంజ వేశారు. స్త్రీల పలుటీర్లు చురుకుగా పనిచేస్తూ మునుగులు ధరించి వోటు చేయటానికి వచ్చిన స్త్రీలకు విరివిగా సహాయంచేశారు.

చేతిలో ఒక పిటిపట్టుకున్న అరుదుగాకడు నేడు వోటింగ్ చేయడానికివచ్చి 1962లో జరిగిన ఇప్పుడుకూడా తనకు కేంద్రం ప్రధానాధికారి వోటు చేయ నికి తొడ్డలాని పట్టుబట్టాడు. ఆ అధికారి కోరికపై ప్రజలలోనుండి ఒకరు ముందుకువచ్చి అండగాడికి సహాయంచేశారు.

పట్టణంలోని బాలబాలికలు నేడు వోటర్లకు తమకు చేతనైనంతవరకు సాయం చేశారు. వివిధ పార్టీల బాడ్జీలనువారు ధరించి తమ పేర్లను పట్టికలో గాంధిచేందుకు ప్రయత్నిస్తున్న వోటర్లకు బాలురు సహాయం చేశారు. కొంతమంది స్త్రీలు పోలింగ్ కేంద్రలకు వెళ్లడంలోకూడా వారు బాగా సహాయ పడ్డారు.

వారణాసిలో 3 గంటలలో ఇద్దరి ఓట్లు

వారణాసిలో ఒకయా కేంద్రంలో పోలింగ్ ప్రారంభమైన 45 నిముషాలకుగాని మొదటి వ్యక్తి వచ్చి వోటు చేయలేదు. ఆతరువాత రెండు గంటలు గడిచిన మీమ్మటగాని రెండవ వ్యక్తి వోటుచేయటానికి రాలేదు.

అలాగే నియోజకవర్గంలో మరియా అనే కేంద్రంలో మొదటి రెండు గంటలలోపు కేవలము 10 వోట్లు మాత్రమే పోలయ్యాయి

లక్నోలో దక్షుసుందికైగా అంగవిహీనులైన వోటర్లనుస్ట్రెచర్‌పైన్నా కేంద్రంపైనా వోటుచేయటానికి గొనుచ్చారు. ఒక కేంద్రములో పోలింగ్ ప్రధానాధికారి డోలీని కేంద్రంలోనికి రావటానికికూడ అనుమతించారు.

ఓటరు దగ్గరకే వచ్చిన బ్యాలట్ పెట్టె

బరోడా జిల్లాలోని పాత్రా నియోజకవర్గములో ఒక పోలింగ్ కేంద్రంలో అంగవిహీనుడైన ఒక వోటరు బాలట్ పెట్టె దగ్గరకు వెళ్లలేకపోయాడు. అంత కేంద్రం ప్రధానాధికారి బ్యాలెట్ పెట్టెను తెచ్చి అతడికి అందే టట్లు నేలమీదనే ఉంచగా అతడు వోటు వేశాడు.

భోగినగర్‌లో బ్యాలెట్ పత్రాల అపహరణ

పట్నా దక్షిణ నియోజకవర్గంలోని భోగిపూర్ పోలింగ్ కేంద్రంలో ఇద్దరు దుండగులు కొన్ని బాలెట్ పత్రాలను అపహరించారని, పోలింగ్ అధికారిని కొట్టారని జిల్లా ఎన్నికల అధికారి తెలియజేశారు. అయితే దీనివలన ఎన్నికల కార్యక్రమం కుంటుపడలేదని కూడా ఆయన అన్నారు.

బ్యాలెట్ పెట్టె అపహరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పాట్నా దక్షిణ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తి పోలింగ్ జరుగ నిచి ముందుగానే నిక్షేపించి బ్యాలెట్ పెట్టెను ఎత్తుకుపోరిపోయారు. ఆ పెట్టె ఏమైందో తెలియదు. ఆ వ్యక్తి పట్టుబడలేదు. అయితే మరొక పెట్టె ఉంచి ఎన్నిక జరిపించారు.

ఓటు ముట్టని నిజాం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : 84 సంవత్సరాల వయస్సుగల నిజాం నవాబు మీర్ ఉస్మాన్‌అలీఖాన్‌గాని, ఆయన 40 మంది భార్యలుగాని, ఇతరులకు వోటువేసి ఎరుగరు. మహబూబ్‌నగర్ శాసనసభా నియోజకవర్గంలో వారి పేర్లు వోటర్ జాబితాలో మొదట ఉన్నవి. కింగ్‌కోటి రాజప్రాసాదానికి చెందిన వారి పేర్లు జాబితాలో 96 ఉన్నాయి.

నిజాం భార్యల్లో అందరికంటే పెద్దామె ఇర్బల్ బేగం వయస్సు 75 సంవత్సరాలు. అందరికంటే చిన్నామె అహమ్మదీసాహెబా వయస్సు 50 సంవత్సరాలు. జంటనగరాలలో ప్రతి గోడపైనా ఎన్నికల ప్రజాపత్రాలు అతికించబడినప్పటికీ కింగ్‌కోటి ప్రాసాదంలో మాత్రం ఏ ఒక్క వస్త్రమూ అతికించకపోవటం ఆశ్చర్యకరం.

మద్యపాన నిషేధం ఆరుల్లోలేని జంటనగరాలలో నేడు మద్యపానం నిషేధింపబడింది. అన్ని బారులూ నేడు మూసివెయ్యాలని పోలీసుకమీషనర్ ఉత్తర్వులు జారీచేశారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సెలవుదినంగా ప్రకటించారు.

నగరంలో వివిధ ప్రాంతాలలో ఏవో అల్లర్లు జరుగుతున్నాయని పోలీసు కంట్రోలు కేంద్రానికి అనేక టెలిఫోన్ పిలుపులు వచ్చాయి. వాస్తవానికి చూడగా పోరు దేనివారు అట్టిది లేదు. గలభాలు అంతే లేవు. ఇట్టి తప్పుడు టెలిఫోన్ పిలుపుల సంఖ్య హెచ్చుతున్నదని పోలీసులు పేర్కొంటున్నారు.

జంటనగరాలలో అల్లర్లు జరుగకుండా గస్తీ తిరగటానికై పోలీసులు సుమారు 25 బాస్కీలను అద్దెకు తీసుకున్నారు.

బందోబస్తు నిర్వాట్లకై పోలీసులు వాహనాలగాక మరో 100 లారీలను పోలీసు శాఖ అద్దెకు తీసుకుని సాయుధ పోలీసులను తరలించే కార్యక్రమం నిర్వహించారు. ఈ నిర్వాట్లను పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ నందిదూర్ నిధి చేశారు.

మేజాబల్లపై ఓటు ముద్ర వేసిన ఘనుడు

అహ్మదాబాద్, ఫిబ్రవరి 15 : బార్పు నియోజకవర్గములో ఒక పోలింగ్ కేంద్రములో అమాయకత్వంతో వోటు ముద్రను గ్రామీణుడొకడు మేజాబల్లపై వేశాడు. అతడు వోటు చేయాలనే కుతూహలంతో పాడ ఏడిగాలోపలికి వెళ్లి చిరునవ్వుతోతిరిగివచ్చాడు. తీరాచూస్తే బాలెట్ పత్రం పోలింగ్ అధికారి బల్లపైనే ఉన్నదట. అదేమని అడిగితే తన వోటు ముద్రను టేబుల్‌పైనే వేశానని అతడు జవాబు చెప్పాడు. అప్పుడు అధికారులు అతడికి అంతా బోధపరచి వోటు వేయించారు.

"విసిగిస్తే ఓటు లేదు"

మద్రాసు, ఫిబ్రవరి 15 : "మా అభ్యర్థికి వోటు వేయండి, మా అభ్యర్థికి వోటు వేయండి" అనే వివిధ అభ్యర్థుల ఏజంట్ల పోరుపడలేక పడలేక వాకం అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక గడివిమి వయసు ఆమ్మ వోటువేయడం కంటే ఇంటికి తిరిగివెళ్లింది.

ఏడింటా సులో ఒక ఇంటిముందు "మా ఇంట్లో మూడు వోట్లు ఉన్నవి. మేము ఎవరికి వోటు చేయదలచుకోలేదు కాబట్టి ఎవరూ వచ్చి మమ్మల్ని బాధించవద్దు" అని బోర్డు తగిలించారు.

** దినఫలం **

నూతన వ్యవహారాలకు : ఫిబ్రవరి 17 శుక్రవారం ఉదయం 8—33 గంటలవరకు తిథి పంచిది. తరువాత పంచిదికాదు. నక్షత్రం పంచిదికాదు. 18 శనివారం తిథి పంచిది కాదు. ఉదయం 7—22 గంటలవరకు నక్షత్రం పంచిదికాదు. తరువాత పంచిది. ప్రయాణాలకు : ఫిబ్రవరి 17 శుక్రవారం ఉదయం 8—33 గంటలవరకు తిథిపంచిది తరువాత పంచిదికాదు. నక్షత్రం పంచిది కాదు. (చంద్రయోగం పంచిది) 18 శనివారం తిథి పంచిదికాదు. ఉదయం 7—22 గంటలవరకు నక్షత్రం పంచిదికాదు. (ధ్వజయోగం పంచిది) తరువాత సామ్యాం (శ్రీవత్సయోగం పంచిది) (వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మ దిన ఫలం: ఫిబ్రవరి 17— ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా, రాను రాను, అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. వృత్తిలో అనుకూలమైన మార్పులు వస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాల ఇప్పుడు ఫలిస్తాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు కొంచెం శ్రమపడితే కృతార్థులు కాగలరు.

17-2 1967 శుక్రవారం

(శక సం 1888 మాఘమాసం 28

మేషం

భాగ స్వాములతో కలసి చేసేవ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి ఏవో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. బంధు మిత్రులను కల్పుకొంటారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఉదయంకంటే సాయంత్రం బాగా ఉంటాయి. నూతన వ్యాపారాలు వాయిదా వేయడం మంచిది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. విద్యార్థులకు కాలక్షేపాల్లో పాల్గొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఉదయం పూర్తి చేయడం మంచిది. రావలసిన డబ్బు మీద ఆధారపడి ఇతరులకు వాగ్దానాలు చేయడం తగదు. బంధువుల వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, మాట దక్కదు. ఆర్ద్ర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు

అవీ-ఇవీ-అన్నీ

రాజశ్రీ నటిస్తున్న కొత్త తెలుగు చిత్రం

కొత్త సంస్థ ఎ. ఆర్. ఫిలిమ్స్ వారు తీస్తున్న తెలుగు చిత్రంలో రాజశ్రీ, కృష్ణ, రాజ్మోహన్, ఎస్. వి. రంగారావు, రాజబాబు, చదలవాడ ప్రభృతులు నటిస్తున్నారు. మాటలు, కథ ప్రసాద్ వ్రాస్తున్నారు. కె. శ్రీనివాసరావు దర్శకత్వం వహిస్తున్నారు. పాటలను సి. నారాయణరెడ్డి వ్రాస్తున్నారు. సంగీతాన్ని ఎస్. రాజేశ్వరరావు, ఎస్. రాజలింగేశ్వరరావు సమకూరుస్తున్నారు.

తమిళ చిత్రంలో భారతి

పద్మశ్రీ నటి భారతి, యువ నటుడు రవిచంద్రన్‌లు తిర విళక్కు అనే తమిళ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం ముహూర్తం మొన్న 10వ తేదీనే జరిగింది.

ఈ చిత్రానికి దర్శకుడు కె. ఎస్. గోపాలన్, సంగీత దర్శకుడు కె. వి. మహాదేవన్, మిగిలిన తారాగణం ముత్తురామన్, నాగేష్, నాగయ్య, పుష్పమాల, రత్నమాల, శ్రీలక్ష్మి.

జయలలిత తమిళ చిత్రం

జయలలిత, రవిచంద్రన్‌లు నటిస్తున్న కొత్త తమిళ చిత్రం షూటింగ్ ఇటీవల వాహినీ స్టుడియోలో ప్రారంభమైనది. కె. నాగిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. కన్నదాసన్ వ్రాసిన ఒక పాటను సౌందర్‌రాజన్, పి. సుశీలలు పాడగా రవిచంద్రన్, జయలలితలపై చిత్రీకరించారు.

మళయాళ రంగానికికొత్త నటి

ఇటీవల విజయా స్టుడియోలో షూటింగ్ ప్రారంభించబడిన బేబీ (అమె) అనే మళయాళ చిత్రంలో నందిని అనే కొత్త అమ్మాయి నటిస్తోంది. చెమ్మీన్ నిర్మాత బాబు కెమెరా స్విచ్ ఆన్‌చేసి షూటింగ్‌కు ప్రారంభోత్సవం జరిపారు.

తెలుగు ప్రాణమిత్రులు

పద్మశ్రీ వారి కొత్త సాంఘిక చిత్రానికి ప్రాణమిత్రులు,అని పేరు పెట్టారు. దీనిని హైదరాబాద్ సారథీ స్టుడియోస్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎ. నాగేశ్వరరావు, పవిత్రి ముద్గయ్య, గీతాంజలి, గుమ్మడి, రేలంగి, రావి కొండలరావు, ఎ. వి. సుబ్బారావు, చదలవాడ, కాంచన ప్రభృతులు ఇందులో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు పి. పుల్లయ్య ఈచిత్రానికి దర్శకుడు. ముళ్లపూడి వెంకట రమణ మాటలు, అత్రేయ, దాశరథి, నారాయణరెడ్డి, పాటలు వ్రాస్తున్నారు. సంగీతాన్ని కె. వి. మహాదేవన్, ఫోటోగ్రఫీని పెల్లరాజు సమకూరుస్తున్నారు.

ఏడిరాజావారి కొత్త చిత్రాలు

ప్రముఖ చలనచిత్ర నిర్మాణ సంస్థ పద్మిరాజా స్టుడియోస్ వారు తిరిగి తమిళంలో రెండు చిత్రాలను తియబోతున్నారు.

దర్శకుడు మారిన జర్నలిస్టు

పి. షణ్ముగం అనే తమిళ పత్రికా రచయిత యిప్పుడు సినిమా రచయితగాను, దర్శకుడుగాను మారాడు. ఆయన పడివరంత

కంచుకోటలో ఎల్. విజయలక్ష్మి.

మయల్ (పాడుతూ ఎగిరే పక్షి) అనే చిత్రానికి స్క్రీన్ ప్లే, మాటలు వ్రాయడమే కాకుండా దర్శకత్వం కూడా నిర్వహిస్తున్నారు. విజయసుహాసిని, మంత్రరాజు, ఆనందన్, ప్రభృతులు ఇందులో నటిస్తున్నారు.

సత్యజిత్‌రాయ్ చిత్రంలో సుచిత్రాసేన్ కుమార్తె

ప్రముఖ బెంగాలీ నటి సుచిత్రాసేన్ కుమార్తె, "మన్మన్" సత్యజిత్‌రాయ్ తీస్తున్న చిత్రంలో నటిస్తోంది. మన్మన్ వయసు 15 సంవత్సరాలు అయినా అందంగా తల్లిలా ఉన్నది. మన్మన్ తమ చిత్రాలలో నటించడానికి అనుమతించని నలుగురు బొంబాయి నిర్మాతలు సుచిత్రాకు వ్రాశారు.

మన్మన్ ఇప్పుడు 10వ తరగతి చదువుతోంది. చదువు పూర్తి చేయాలని ఆమె అభిప్రాయపడుతోంది. అయితే సత్యజిత్ తండ్రి ప్రపంచ ప్రఖ్యాత దర్శకుని చిత్రంలో తొలిసారిగా నటించడానికి తన కుమార్తెను సుచిత్రాసేన్ అడ్డుపెట్టక పోవచ్చు.

విడియా వా

సత్యజిత్‌రాయ్ "విడియా వా" అనే తమిళ చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించారు.

షూటింగ్ కోసం 24 పరగణాల జిల్లాలో జనవరి నెలలో 50 మంది కూలీలతో ఒక గ్రామాన్ని నిర్మించారు.

బెర్లిన్ ఉత్సవాలకు వైజయంతిమాల చిత్రం

వైజయంతీమాల నాయికగా నటిస్తున్న "మోతీ బాజార్" చిత్రాన్ని ఈ నెలాఖరు బెర్లిన్ చిత్రాలకు పంపాలని దర్శకుడు అనిల్‌సిన్హా భావిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇందులో వైజయంతీమాల పూరిలో కూరగాయలు అమ్మే యువతిగా నటిస్తోంది. అశోక్ కుమార్ మరొక ముఖ్య పాత్రను ధరిస్తున్నారు.

సత్యజిత్‌రాయ్ చిత్రంలో శశికపూర్

పశ్చిమాన హిందీ నటుడు శశికపూర్ యూనివర్శల్ పిక్చర్స్ (హాలీవుడ్) వారు ఉస్టమినోర్ కలర్‌లో తీస్తున్న "ప్రెటిపోర్" చిత్రంలో ప్రముఖ పాత్రను ధరిస్తున్నాడు. శశికపూర్‌తో పాటు ఈ చిత్రంలో పామీలా, డ్రెవర్‌హాప్‌లు కూడా నటిస్తున్నారు. సింగపూర్‌లో ఫిబ్రవరి 27 నుంచి షూటింగ్ ప్రారంభమవుతుంది. శశికపూర్ ఇందులో ఒక యురేషియన్ యువకుని పాత్రను ధరిస్తున్నాడు. శశికపూర్ గత వారమే లండన్ వెళ్లి తన సొంత షరతులపై కాంట్రాక్టు కుదుర్చుకొని బొంబాయి తిరిగి వచ్చాడు. "మొత్తం ఏడు చిత్రాలలో నటించమని [illegible] నన్ను కోరారు.

'హంతకుని హత్యలో' వాణిశ్రీ.

చలనచిత్ర పరిశ్రమ ధ్యేయాలు

బి. ఎన్. రెడ్డి ప్రసంగం

కేవలం వ్యాపార వినోదంకలిగించటంద్వారా ఆర్థికపరంగా చలనచిత్ర పరిశ్రమకు ధ్యేయం కాకూడదని వినోదంతో పాటు విజ్ఞానం నైతిక ప్రబోధంకూడ ప్రజలకు అందజేయాలి' అని 6వ తేదీ సాయంత్రం విజయవాడ వైద్య సంఘ భవనంలో జరిగిన లోటరీ క్లబ్ సమావేశంలో ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత శ్రీ బి. ఎన్. రెడ్డి వుద్ఘాటించారు.

శ్రీ బి. నరసింహారెడ్డి (బి. ఎన్. రెడ్డి) తమ ప్రసంగంలో ఇలా అన్నారు.

ప్రజలను కవ్వించి నవ్వించి ఆర్థిక విజయం సాధించటం కాక ప్రజలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించవలసిన బాధ్యత చలనచిత్ర నిర్మాతలపై కలదని హెచ్చరించారు.

ఆర్థికంగా నష్టం రానివ్వకుండ ఆని ప్రజలు హాయి లుచ్చినట్లయితే లోక కళ్యాణం కలుగజేసే చిత్రాలు నిర్మాణంకాగలవు అన్నారు.

దేశంలో చలనచిత్రాలు తప్ప ప్రజలకు వేరే వినోదం కలుగజేసే సాధనాలు లేక పోతున్నాయని అందువల్ల ప్రజా జీవితాన్ని కలుషితం చేయకుండా కాపాడవలసిన బాధ్యత చలనచిత్ర పరిశ్రమపై మరింతగా పడిందని కూడా ఆయన స్పష్టం చేశారు.

శృంగారం పనికిరాదని ఎవ్వరు అనరు కాని దాన్ని అసభ్యంగా చిత్రించటం మాత్రం కూడదు.

కేవలం వ్యాపారంగా మారిపోయిన యీ చలనచిత్ర పరిశ్రమను ప్రజలు ప్రభుత్వం కలసి సంస్కరించి సభ్యత, విజ్ఞానం, ఉత్తేజం కలిగించేచిత్రాలు నిర్మాణంచేసి ప్రజా శ్రేయస్సు సాధించాలని శ్రీ రెడ్డి వుద్బోధించారు.

క్లబ్ అధ్యక్షులు శ్రీ డి. ఎన్. దత్తు

పాతాళపురి పాత్రలో మనోహర్ కె.ఆర్.విజయ

అయితే ఇక్కడ ముందుగా అనేక చిత్రాలలో బుక్ అయినందువల్ల వారి కోర్కెను నేను తిరస్కరించవలసి వచ్చింది'' అని శశికపూర్ నాపైన విశేషంగా చెప్పాడు.

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఒక ప్రముఖ రచయిత్రి వ్రాసిన హిందీ నవల ఆధారంగా లియుబజే ఇంగ్లీషు టెలివిజన్ చిత్రంలో నటించవలసిందిగా బి. బి. సీ. వారు కూడా శశికపూర్‌ను కోరారు. ఈ ఒప్పందాన్ని శశికపూర్ ఇంకా ఖరారు చేసుకోవలసి వుంది. శశికపూర్ అవుస్ హోల్డన్, షేక్స్పియర్ వారి అనే రెండు ఇంగ్లీషు చిత్రాలలో నటించి అమెరికా బ్రిటిష్ ప్రేక్షకుల మన్ననలను పొందాడు.

హిందీ చిత్రాలపట్ల బర్మాలో మోజు

హిందీ చిత్రాల పట్ల బర్మాలో మరల మోజు పెరిగింది. బర్మా ప్రభుత్వ చిత్రవ్యాపార సంస్థ ఒకటి ఈ మధ్య ఇరవయ్యవ దశకపు చిత్రాలు ఎనుపతి సంస్థనుండి "దోస్తీ వ్రతానే, తాలా మహలు, జహాంరా" చిత్రాలను కొనుగోలు చేసింది.

మలయాళ శతచిత్ర నటులకు అభినందన

దినదినమూ మారి పోతున్న ప్రేక్షకుల అభిరుచుల కనుగుణంగా గతచరుకో లేకపోతే నలుగురిచిత్ర పరిశ్రమలో నిలబడడం చాలా కష్టమని విజయా— వాహిని అధినేత శ్రీ బి. నాగిరెడ్డి సూచించారు.

ప్రఖ్యాత మలయాళ నటులు శ్రీ ప్రేం నజీర్, శ్రీ ఎన్. పి. పిళ్ళై, నూరు చిత్రాలలో నటించిన సందర్భంలో వారి గౌరవార్థం వైజాగ్ పురు లోని టిడ్‌లాండ్స్ హోటలులో ఫిబ్రవరి 2 వ తేదీన ఘనసంయిన సత్కారం, విందు ఏర్పాటు చేశారు. ముఖ్య మంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహించారు.

శ్రీ జయచంద్ర ప్రార్థన గావించారు. శ్రీ పి. భాస్కరన్ స్వాగతమిచ్చారు. ముఖ్య మంత్రి శ్రీ భక్తవత్సలం ప్రసంగిస్తూ కళకు భాష, మతం, ప్రాంతం,అనే విభేదాలు తేలవన్నారు. తాను సినిమాలు చూడటమే అరుదని, కనుక వాటిని గురించి అంతగా చూట్టాడలేనని అంటూ శతచిత్ర నటులిద్దరినీ అభినందించారు.

శ్రీ నాగిరెడ్డి మాట్లాడుతూ ఆనందవినోదాలే ధ్యేయంగా గల ఈ పరిశ్రమకు భాషాప్రాంతీయ విభేదాలు ఎట్టి అడ్డుగోడలు కట్టజాలవన్నారు. ఎప్పటికప్పుడు ఈ సినీ పరిశ్రమతో మానవత్వం, అభివృద్ధి కనుపించేలా నిర్మాణం చేయాలని సూచించారు. నటులు ఒకచిత్రంలోనటించిన వెంటనే తరువాత చిత్రాలలో కూడా నటిస్తే మనసహిస్తేనట్లు ఉండే ఈ నటన ప్రేక్షకులకు విసుగు కలిగించి చివరకు వారు నామ రూపాలు లేకుండా పోగలరని హెచ్చరించారు. ఈ పరిశ్రమలో వ్యాపారం అంత తేలికయినది కాదని, చాలా ఇబ్బందులతో నిండివున్నదని, ఆ సాధకబాధకాలే తమకు బాగా తెలుసని చెప్పారు. నజీర్ తెలుగు ప్రేక్షకులకు, క్రొత్తవారు కారని, ఆయన చిత్రాలు కొన్ని డబ్ చేయబడినవని వివరించారు. శ్రీ ఎన్. టి. రామారావు, మాట్లాడుతూ దక్షిణాది భాషలకు నాలుగింటికీ మద్రాసు ప్రధాన కేంద్రంగా ఉంటోందని, ఇది నిజంగా ఈ నాలుగింటికీ 'తల్లి వంటిదనీ చెప్పారు. నజీర్ మరో 100 చిత్రాలు పూర్తి చేయగలరన్న ఆశను వ్యక్తం చేస్తూ ఆంధ్ర కళాకారుల తరఫున అభినందనలు తెలిపారు. శ్రీమతి అంజలీదేవి కూడా తెలుగులో ప్రసంగించారు. శ్రీ ఎం. జి. ఆర్. ఆనువత్రి నుంచి పంపిన అభినందన సందేశాన్ని శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ చదివారు. ఇంకా శ్రీయుతులు,నువీల్‌దత్, శివాజీగణేశన్, రాజకుమార్ సత్యన్, శ్రీమతులు రాజసులోచన, రాగిణి, పద్మిని, ప్రభృత కళాకారులు కన్నడ, మలయాళ, ఆంగ్ల,హిందీ భాషలలో ప్రసంగించారు.

మద్రాసులో నాటక, నాటిక పోటీలు - బహుమతులు

నెల్లూరు ఫిలిం (కిటిక్స్) అకాడమీ ఆధ్వర్యాన మద్రాసు టి. నగరులోని శ్రీకృష్ణ గానసభ హాలులోజనవరి 24న నాటకకళాపరిషత్ నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు ప్రారంభమైనవి.

శ్రీ పిటాపురం నాగేశ్వరరావు ప్రార్థన చేశారు. 'తరంగిణి' సంపాదకులు శ్రీ నలీం బేగ్ ఆహ్వానితులను వేదికపైకి రావలసిందిగా కోరారు. పద్మశ్రీ శ్రీ నాగయ్య అధ్యక్షత వహించారు. ప్రముఖ సినీనటి శ్రీమతి అంజలీదేవి ప్రారంభోత్సవం గావిస్తూ ఇటువంటి నాటక సమాజాలకు, నాటక పోటీల నిర్వహణకు ప్రభుత్వ సహకారం లభించాలన్నారు.

శ్రీ రాజనాల మాట్లాడుతూ, ఉత్తమ కథకు పోటీపెట్టి, దానినే తిరిగి నాటకంగా వ్రాయించి ఉత్తమ నాటకాన్ని ఎన్నికచేసి, దానినే పెక్కు సమాజాలచే ప్రదర్శింపజేసి ఉత్తమ నటీనటులను నిర్ణయించాలని ఒక సూచన చేశారు. శ్రీ సి.ఎస్. రావు ప్రసంగిస్తూ, ఇంత పెద్ద ఎత్తున నాటక పోటీలు జరుగుతున్నా ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు ఒక్క ప్రతినిధినయినా పంపక పోవడంపట్ల హర్షవ్యక్తం చేశారు. పట్టణాలలో పురపాలక సంఘాలు ముందుకువచ్చి నాటక ప్రదర్శన శాలలు నిర్మింపజేస్తే ఆ ఖర్చును తిరిగి ఏడాదిలో వారికి చెల్లించి వేసేందుకు తగిన కృషిని జరుపవచ్చని చెప్పారు. శ్రీ నాగయ్య మాట్లాడుతూ, శ్రీ సి.ఎస్. రావు నాటక కళ అభివృద్ధికి చేసిన సూచనలు పుస్తకరూపంగా రచిస్తే దాని ప్రచురణకు తగిన ప్రయత్నం చేస్తామన్నారు. మద్రాసులో తెలుగు నాటకాల ప్రదర్శనకు అనువైన మందిరంగురించి పరిశీలిస్తూ నాటిమహల్‌ను ఈ విషయంలో అభివృద్ధిచేయడానికి, కృషి జరుగవచ్చని సూచించారు. శ్రీ వేకేటి శివరాం, శ్రీ మాగాపు రామన్ మాట్లాడారు.

అనంతరము శ్రీ గనేశ్, నికేతన్ (తాడేపల్లి) వారు 'దేవాలయం' నాటకం ప్రదర్శించారు. రచన— మోదుకూరి జాన్సన్, దర్శకత్వం— ఎస్.కె. బాజీ, నటీనటులు— సి.హెచ్. మురళి, డి.ఆర్. మోహన్, కె. విజయకుమారి ప్రభృతులు. అనుకోని విచిత్ర పరిస్థితులలో పొరపాటున అన్నా—చెల్లెల వివాహం చేసుకుంటారు. కాని అది వరితం దాల్చకమునుపే వారి పుట్టుక రహస్యం బయల్పడుతుంది. ఆ ఇద్దరు అలయంలో విషగుళికలు త్రాగి ప్రాణత్యాగం చేసేదుకు తగిన కథా నాయకుని తండ్రి అంతకుముందే వధూవరుల మెడలోనిపూలమాలలు చూసి ఖంగారపడి వాటిని తెంచివేసి గుంపెపోయి [illegible]

రచయిత చివరకు ఇట్టి సమస్యను ఎన్నుకోవడం, 'కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు' ఉన్నది. థ్రిల్లరులు కొన్నిచోట్ల అనవసరంగా మరీ దీర్ఘంగా ఉన్నాయి. ఆస్తిక—నాస్తిక తత్వాలపై చర్చలు ఈ కాలంలో అవసరం. నటన విషయంలో సూచనం అందరినీ ప్రథమ స్థానమేనని చెప్పాలి. 'సామాన్యుని' అనే పాటకు కూర్చిన బాణీ పాడినవారి కంఠం చక్కగా ఇవ్యంగా ఉన్నాయి.

ముగింపు

ఇంకా అనేక నాటక, నాటికలు ప్రదర్శించబడినవి. సోమవారంతో ఈ పోటీలు ముగిశాయి. బహుమతులను శ్రీమతి అంజలీదేవి అందజేశారు. శ్రీమతి సావిత్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఇంటూరి, సి. ఎస్. రావు, కె. కె. శర్మ, కె. వి. చలం లింగమూర్తి, ఉపన్యసించారు. శ్రీ ఎం. నలీం బేగ్ వందనం సమర్పించారు.

బహుమతులు

ఉత్తమ నాటకం 'నటనాలయం' ఉత్తమ నాటిక— 'నటన' (పెదరావూరు యువజన కళా థియేటర్స్) ఉత్తమ నటుడు (నాటకం) శివరామిరెడ్డి (నటనాలయం) ఉత్తమ నటుడు (నాటిక) బి. వెంకటేశ్వర రావు (పరిష్కృతి) ఉత్తమ నటి (నాటకం) 'ఆ రాత్రి'లో కనకదుర్గ ఉత్తమ నటి (నాటిక) 'నటన'లో కె. ప్రసాద్.

'ఏకపాత్రాభినయం'లో ప్రత్యేక బహుమతి 'బేబి విజయ'కు (కడప) లభించింది.

ఉత్తమ నాటకంగా (ద్వితీయ స్థానం) 'తస్మాత్ జాగ్రత్త' ఎన్నిక చేశారు. దీనిని ఆదర్శ సమితి (మద్రాసు) ప్రదర్శించారు. నాటికలలో ద్వితీయ స్థానం 'పరిష్కృతి'కి (గుంటూరు) శ్రీ వెంకటేశ్వర ఆర్టు థియేటర్స్) లభించింది.

అభినందనీయులు

విశేష వ్యయ ప్రయాసల కోర్చి ఈ పోటీలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించిన 'నెఫ్టి'ను అభినందించక తప్పదు. ఆంధ్రదేశం మూల మూలలనుంచి, ఇతర రాష్ట్రాలనుంచి ఉత్సాహంతో ఇంతమంది కళాకారులు తమలోపాలను దిగ్దుకుని మున్ముందు మరింత రాణించగలరని, ప్రయత్నం ప్రతిభావంతంగా పటించ గలిగినవారు ఇంకా మెరుగులు దిద్దుకోగలరని ఆశించడం సహజం.

డి. కె యం

'పరువూజలో' కాంతారావు, వాణిశ్రీ

చలనచిత్ర వార్తలు

ఓ జిపులో కారుమ్ చిత్రంపై నిషేధం

కాట్టాడి సోప్పన్, నగేష్, లాక్ష్మి ఆదివారాలు నటించిన "కారుమ్" చిత్రాన్ని ఈ నెలలో నిషేధించారు. ఈ చిత్రం నిర్మాణం కొంతవరకు ఓ పిల్లలోని దరిగింది. అయితే అది తమ చిత్రాలకు తమ దేశాన్ని అగౌరవం పాలు చేసేదిగా పంగన ప్రభుత్వం భావించి నిషేధాన్ని విధించింది.

నువ్వేలో జయలలిత.

హిందీలో పిన్ని

తమిళంలో విజయవంతంగా నడిచిన "పిన్ని" అనే పేరుతో తెలుగులో నిర్మితమైన జడిసి "చిత్త" అనే తమిళ చిత్రాన్ని జెమినీ వారు హిందీలో తీస్తున్నారు. హిందీ చిత్రానికి "అవురత్" అని పేరు పెట్టారు. ఇందులో పద్మిని ప్రధాన భూమికను నిర్వహిస్తోంది. ధీరజ్‌కుమార్, ప్రాన్ రంజీత్ బిన్నా, కన్నయ్యా లాలీలు ఇతర పాత్రలలో వున్నారు. తెలుగు చిత్రంలో నటించిన జేమ్‌రాణి ఇందులో కూడా వుంది.

నువ్వే

టైగర్ ప్రొడక్షన్స్‌వారి "నువ్వే" చిత్రంలో జయలలిత, జయశంకర్, నాగేష్, పండరీబాయి, శాంతమ్మయ్యలు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సంగీతం విశ్వనాథం,పాటలు:కొసరాజు,రోహిణి, దర్శకుడు : రామన్న, నిర్మాతలు: నెట్టూరు కాంతారావు,పోల్వాన్, యస్. హెచ్ హుస్సేన్, పూర్ణ పిక్చర్స్‌వారి ద్వారా త్వరలోనూ చిత్రం ఆంధ్రలో విడుదల అవుతుంది.

టైగర్ ప్రొడక్షన్స్

టైగర్ ప్రొడక్షన్స్ వారు తమ మూడవ సినిమాగా భయానక చిత్రాన్నొకటిని నిర్మించబోతున్నారు. కృష్ణ, కె.ఆర్. విజయ ప్రధాన పాత్రలు నిర్వహించనున్న యీ చిత్రం ఆలాకు స్క్రిప్టు పరుగు చురుకుగా సాగుతున్నది. రచన: ఆరుద్ర, సంగీతం: టి. చలపతిరావు, కెమెరా: వి. యస్. ఆర్. స్వామి, కళ: రాజేంద్ర కుమార్, కూర్పు: ఎస్. ఎస్. ప్రకాశం నిర్మాతలు: వి. రామచంద్రరావు,బి.ఎ. (ఆనర్స్) నిర్మాతలు: నెట్టూరు కాంతారావు పోల్వాన్, యస్. హెచ్. హుస్సేన్. మార్చి 15 నుంచి యీ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ఆరంభమవుతుంది.

మారుతీ పిక్చర్స్

మారుతి పిక్చర్స్ అనే కొత్త సంస్థ ఒక సాంఘిక చిత్రం నిర్మించే సన్నాహంలో ఉన్నది. ప్రముఖ నటీనటులతో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా బాహుళ్యాన్ని విశేషంగా ఆకర్షించగల నూతన పోకడలతో యీ చిత్రాన్ని రూపొందించనున్నారు. నిర్మాతలు పి. లక్ష్మీ నరసయ్య, శేకుమల్ల రాము.

కొంటె పిల్ల

కౌముది పిక్చర్స్‌వారు "కొంటెపిల్ల" చిత్రాన్ని తయారు చేస్తున్నారు. బి. సరోజాదేవి, కాంచన, ఎం. జి. ఆర్., మనోహర్, చంద్రబాబు, పూడవి ముత్తురువారు ముఖ్య పాత్రలు ధరించారు. మాటలు, పాటలు: అనిసెట్టి, సంగీతం: ఎం.ఎస్. విశ్వనాథం, కూర్పు: బి. గోపాలరావు, కెమెరా: రోహిణీ. తొస్టడన్ కలర్‌లో తయారవుతున్న యీ చిత్రానికి దర్శకుడు : రామన్న. విజయా పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదల అవుతుంది.

నిర్దోషి

గౌతమీ పిక్చర్స్ వారి "నిర్దోషి" పూర్తి అయి విడుదలకు సిద్ధంగా ఉన్నది. ఆంధ్రలో మ్యుజిక్ కోరత మూలంగా విడుదల వాయిదా పడింది. యన్. టి. రామారావు, సావిత్రి, అంజలీదేవి, పద్మనాభం, గీతాంజలి, రావి కొండలరావు, సత్యనారాయణ, బేబీ శాంతికళ ముఖ్యతారాగణం. మాటలు: డి. వి. నరసరాజు, సంగీతం: ఘంటసాల, కెమెరా: జూగీందర్, కథ, దర్శకత్వం: దాదామిరాసి, నిర్మాత: యన్.రామబ్రహ్మం.

ఫిలిమ్‌ఫాన్స్ బ్యాలట్

"ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ అధ్యర్యాన జనవరి 29న జరిగిన "హెజీఆజ్ రఫారీ" (నిన్న, నేడు, రేపు) అనే ఈ చిత్రానికి దర్శకుడు హిరణ్మయ్. దీనిని సుహృన్ద్ర రాజ ఆధ్వర్యంలో జన్మ దినోత్సవం నాడు)జనవరి 11 వ తేదీన విడుదలచేసారు.

బి. ఆర్. ఫిలిమ్స్‌వారి 'మ్యూజికల్ మిస్టరీ' మొదటి పాట రికార్డింగ్

బి. ఆర్. ఫిలిమ్స్‌వారు, తమ చిత్రానికి మొదటి పాటను రికార్డు చేసే సందర్భంలో శ్రీపంచమి శనివారంనాడు నగరంలోని ప్రసిద్ధ సినీఫిలిం రికార్డింగ్ స్టుడియో వద్ద జరిగిన ఉత్సవానికి శ్రీ పి. రామకృష్ణారావు ముఖ్య అతిథిగా వచ్చారు. "కదలిరా, కదలిరా, కలుసుకో కరగిపోనాలో," అనేటువంటి పాటను ఆరుద్ర వ్రాయగా సేవ్యగాయని శ్రీమతి పి. సుశీల పాడారు.

శ్రీ ఎస్. రాజేశ్వరరావు ఆయన కుమారుడు శ్రీ ఎస్. రామలింగేశ్వరరావు సంగీత దర్శకులుగా ఉన్న యీ చిత్రంలో ఎస్. పి. రంగారావు రాజశ్రీ, కృష్ణ, రమ్మోహన్, రాజబాబు, చదలవాడ ప్రభృతులు నటిస్తున్నారు. బాబు, చదలవాడ ప్రభృతులు నటిస్తున్నారు. చిన, ప్రసాద్, దర్శకులు కె. శ్రీనివాసరావు.

ఈ చిత్రాన్ని సంగీతమయమైన సన్నివేశాల చిత్రంగా తయారు చేయబోవడానికి

'నూ మంచి అత్తయ్యా'లో విజయలలిత

కమనీయమైన రంగులలో
PHONE 467
కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ జంక్షన్ రోడ్డు
మరియు
M/S రిష్టాలక్ష్మీపతి శాస్త్రి కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు
శేలు, శారీస్ మర్చంట్స్, గవర్నరుపేట విజయవాడ-2

డాక్టర్ టర్కర్స్ హాట్ అఫ్ హార్ట్స్

దెయ్యాలు, భూతాలు లేవని మానవులకి అవిద్యావశాన కుట్టు కథలు చెబుతూ, వారికి ఆ భ్రాంతులు నెయ్యాలు తొలగిస్తున్నారని ప్రచారం అయితే అవకాశం వుంది. అది రష్యన్ ప్రాంతం కనుక పి. పి. పొలిటికులు ఆనబడేవారు, కరుకుట్టు పనులు యా పడవచ్చే ప్రజలను నమ్మిస్తారు. 'టర్కర్స్ హార్ట్స్ ఆఫ్ హార్ట్స్' చిత్రం చూసిన తరాత మనకు కై అభిప్రాయమే కలుగుతుంది. కైలులో ప్రయాణం చేస్తున్న పిక్నిక్ సభ్యత్వాలు గల అయిదుగురు వ్యక్తులకు ఒక డాక్టర్ వారి ఇష్ట ప్రకారం ఆ భయం కలగా వస్తాయి. ఈ వర్ణన చిత్రీకరణ జరిగినదేమో, అయా సందర్భాలలో ఏదవ్వని సంగీతం అప్పుడప్పుడు గుండెను కొట్టినా జల్లు మన్పించక మానదు. మనుషులను చంపే నుండేవేలు, తీగలు, రెండు పంటల సంవత్సరాల నాటి ఆవాలు, రాత్రిపూట గడ్డిలోనా మారే భాస్కులు ఇందులో కన్పిస్తారు. కడాదం "మిస్టీరియస్"గా ముగుస్తుంది. సీనికుమార్, క్రిష్ణమూర్తి ప్రభృతులు ఇందు నటించారు. రాంజల్ ఫిలిమ్స్‌వారి ద్వారా చిత్రం ఈనెల 10వ తేదీన విజయవాడ నగరంలో విడుదల అయింది. వి.

15.20 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు

అయిదవ ప్రణాళికాంతానికి దేశానికి అవసరమని రిజర్వుబ్యాంకి అభిప్రాయం

బొంబాయి, ఫిబ్రవరి 16

ఆహారరంగంలో దేశాన్ని స్వయంసమృద్ధం చేయడానికి అయిదవ పంచవర్ష ప్రణాళికాంతానికి (1975 76 నాటికి) మొత్తం 15.20 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు కావలసి వుంటాయి.

ఇందుకుగాను 1964—65 నాటి స్థాయిని మించి 75 శాతం మేరకు అధికోత్పత్తిని సాధించవలసి వుంటుందని, రిజర్వుబ్యాంకి వారి జనవరి నెల సంచికలో ప్రచురితమైన ఒక పరిశీలనా వ్యాసంలో పేర్కొన్నారు. ఆహార ధాన్యాల విషయంలో దేశం స్వయం సమృద్ధం కావడానికి వీలుగా సాలిన అయిదు శాతం కాంపౌండ్ రేటు చొప్పున ఉత్పత్తిని అధికం చేయవలసి వుంటుందని వ్యాసంలో తెలియజేశారు.

రిజర్వు బ్యాంకి ఆర్థిక విభాగంలోని ప్రణాళిక, ప్రత్యేక పరిశీలనా శాఖకు చెందిన శ్రీ ఎన్. ఎస్. మదాన్ "1964—65 ఆహార ధాన్యాల అవసరాల అంచనా" అనే పేరుతో ఈ వ్యాసాన్ని వ్రాశారు. (1) గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోను ఆహార పదార్థాల కొరత పరిమాణాన్ని గురించి (2) 1960—61—1964—65 మధ్య కాలంలో పట్టణ ప్రాంతాలలో ఆహార ధాన్యాల సమ్మేళనాలను నిర్ధారణ చేసే అంశాలను గురించి (3) 1975—76 నాటికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల ఆహార ధాన్యాల అవసరాలను గురించి పరిశీలన జరపడానికి ఈ వ్యాసంలో వ్యాసకర్త ప్రయత్నించారు.

జనాభా పెరుగుదలతోపాటు ఎక్కువ మంది ప్రజలకు పుష్టికరమైన ఆహారం లేక పోవడం అనేది కూడా సమస్త ఆహార ధాన్యాల అవసరం వేగంగా పెరగడానికి కారణమని వ్యాసంలో తెలిపారు.

పౌష్టిక పదార్థాల అవసరాలకు, ఆహార ధాన్యాల వాస్తవ వినియోగానికి జాతీయ శాంపిల్స్ సర్వే సమాచారం (ప్రకారం) మధ్య గల వేడాను పరిశీలించినట్లయితే దేశంలో పౌష్టికాహారం కొరత పరిమాణం విడిత మవుతుంది. 1959—60 పట్టణ జనాభాలో పదింట ఒకవంతు మంది, గ్రామీణ జనాభాలో అయిదింట రెండువంతులు మంది పౌష్టికాహారంతో గడిపారు. ఇదే కాలం భారత స్థాయిలో అయితే మూడింట ఒక వంతు మంది సగం ఆహారంతో గడిపారు.

దేశంలో 240 లక్షల మంది ప్రజలు రోజుకు ఒకపూట భోజనంతో జీవిస్తున్నారు. 125 లక్షల మంది రెండు రోజుల కొకసారి ఆహారం తీసుకొంటున్నారు.

ఒకవైపు జనాభా పెరుగుదల, తలసరి ఆదాయం పెరుగుదల ఉత్పత్తి సంతృప్తితో పాటు ఈ పౌష్టికాహారం కొరత అనే కూడా ప్రస్తుత ఆహార క్లిష్ట స్థితికి కారణమయింది. 1964—65 లో పూర్తి అయిన అయిదు సంవత్సరాలకాలంలో గ్రామీణ ప్రాంతాలలో పాలకు సరాసరి 4 శాతం ఆహార అవసరాలలో పెరుగుదల కన్పించింది. ఇదే కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 3.4 శాతం మాత్రమే పెరిగింది. దీనితో మామూలుగా పట్టణ ప్రాంతాలకు జరిగే సప్లయిలో కొంత భాగాన్ని గ్రామీణ ప్రాంతానికి మళ్ళించవలసి వచ్చింది. 1959—60 లో పట్టణాలకు వెళ్లే గ్రామీణ సరకు సగానికి సగం శాతం వుండగా 1964—65 లో మూడింట ఒక వంతుకు అది తగ్గిపోయింది. దిగుమతులలో పట్టణాల వాటా 1959—60 లో మూడింట ఒకవంతు వుండగా 1964—65 అది ⅓ శాతానికి పెరిగింది.

—:o:—

కోనసీమలో ప్రశాంతంగా పోలింగ్

అమలాపురం, ఫిబ్రవరి 16 : కోనసీమ ప్రాంతంలో పోలింగ్ చేసు ప్రశాంతంగా జరుగుతున్నదనుండి. కొత్త పీట నియోజకవర్గంలో 80 శాతం వోట్లు పోలయినట్లు అంచనా వేయబడుతున్నది. తెయ్యేరులో 70 నుంచి 75 శాతం, రావులో 60 నుంచి 65 శాతం, అంబాజీపేటలో 60 శాతానికి పైగాను, పోలింగ్ జరిగింది. వెనుకబడినవారిలా నియోజకవర్గాలైన నగరం, అల్లవరంలలో 50 శాతం మేరకు వోట్లు పోలయినవి. స్త్రీలు అధిక సంఖ్యలో వోటు చేశారు. ఆర్.డి.వి. సత్యనారాయణమూర్తి, డి. ఎస్. పి. వి. కృష్ణంరాజు ఆధ్వర్యాన భద్రతా ఏర్పాట్లు సంతృప్తి కరంగా జరిగినవి. జిల్లా కలెక్టరు శ్రీ ఎం. అనుమల్లా సంబూద్, ఎస్. పి. శ్రీ కె. వి. నారాయణ స్వామి మొత్తం ప్రాంతం అంతా పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షించారు. (స్వ. వి.)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: లోక్సభ రాష్ట్రాలలోను అనుకున్న కార్యక్రమం ప్రకారం బ్యాలట్ పత్రాల ముద్రణ తృప్తికరంగా పూర్తి అయిందని అధికార వర్గాలు ప్రకటన తెలుపుతున్నది.

Printed and Published for Nagesware Rao Estates Private Ltd by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor : S. Sambhu Prasad. Phone : Vijayawada 5667 5226.

త్వరలో గోవధ నిషేధిస్తే తప్పు తిరిగి దీక్ష

పూరీ శంకరుల ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 16—గోవధ నిషేధ సమస్య త్వరలో పరిష్కారం కాకపోతే తాము తిరిగి నిరాహార దీక్ష వహించగలమని పూరీ శంకరులు నేడు ఇక్కడ చెప్పారు.

ఈ సమస్యపై 73 రోజులపాటు నిరాహార దీక్ష కొనసాగించి, వారు ఇటీవల ఆ దీక్షను విరమించిన సంగతి తెలిసిందే.

నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో పూరీ శంకరులు కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ, ఈ సమస్యపై 'కాంగ్రెసు పార్టీ తోడ్పాటు'' ఏమాత్రం లభించటం లేదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అందువల్ల పరిస్థితిని తాము గమనిస్తున్నామనీ, శీఘ్రంగా పరిష్కారం లభించకపోతే తిరిగి దీక్ష ప్రారంభించగలమనీ తెల్పారు.

గోవధ నిషేధ సమస్య అవరిష్కృతంగా ఉండడానికి కాంగ్రెసు పార్టీయే కారణమని చెబుతూ, కావాలనుకుంటే ఆ సమస్యను కాంగ్రెసు పార్టీ ఒక్క క్షణంలో పరిష్కరించగలదనీ, దానికి అంత హెచ్చు మెజారిటీ ఉన్నదనీ అన్నారు.

గోవధ నిషేధంకోసం జరిగిన ఉద్యమం ఎన్నికల ఆర్భాటమన్న ఆరోపణను జగద్గురువులు ఖండించారు.

ఎన్నికలలో ప్రయోజనం సాధించడానికి ఆ ఉద్యమాన్ని ఒక అస్త్రంగా వినియోగించుకోవాలని తాము విజంగా భావించి ఉంటే ''కాంగ్రెసుకు చాలా చిక్కులు'' కలిగేవని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్టీని విమర్శిస్తున్నప్పుడు కూడా తాము చాలా నిగ్రహం చూపుతున్నామనీ, పత్రికా విలేకరులు ప్రశ్నలు వేస్తే తప్ప తాము ఏమీ అనటం లేదనీ వివరించారు.

ఎన్నికలలో తాము ఎవరికోసం ప్రచారం చెయ్యదలచుకోలేదనీ, అయితే గోవధ నిషేధ శాసనాన్ని తీసుకు రావటంలో తోడ్పడేవ్యక్తిని బలపరచాలని సూచిస్తున్నామని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీపై కాంగ్రెసు నాయకులు చేసిన ప్రకటనలను పరిశీలించిన మీదట, ''ఈ ఉద్యమం నుంచి వీళ్లెనంత ఎక్కువ'' ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తున్నది కాంగ్రెసు పార్టీయేనన్న భావం తొలుకు కనిపించిందన్నారు.

నుదిసపల్లిలో మహిళలందరూ తాము వోటువేసేవరకు వేళ సరిపోతుందో లేదో అనే ఆదుర్దాగా వచ్చి పోలింగు కేంద్రంవద్ద గుమిగూడిన దృశ్యం.

గుడివాడలో 2 లక్షలమంది ఓటర్లు పోలింగు కేంద్రం వద్దకు వస్తున్న దృశ్యం.

టిబెట్‌లో పెద్దయెత్తున తిరుగుబాటు రాగల సూచన

తైవాన్ అధికార వార్తాసంస్థ వెల్లడి

తైపే, ఫిబ్రవరి 16—లాసాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో మొత్తం టిబెట్‌లో తిరుగుబాటు జరగటానికి ఆస్కారం కలదని ఫార్మోసా అధికార వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

లాసా నగరానికి, బయట ప్రపంచానికి మధ్య గల రోడ్లు, రేడియో, పౌర విమాన సంబంధాలు తెగిపోయినవని రహస్య సమాచారం ద్వారా తెలిసిందని ఈ వార్తా సంస్థ పేర్కొన్నది. ఫిబ్రవరి 10 వ తేదీన మావో వ్యతిరేక శక్తులు లాసా నగరాన్ని హస్తగతం చేసుకున్నవని ఈ వార్తా సంస్థే ఇదివరకు తెలియజేసింది.

బీజింగులోని ప్రభుత్వ సంస్థలన్నింటికీ మావో వ్యతిరేక సైనిక దళాలు పెద్ద యెత్తున రక్షణ ఇస్తున్నవనీ, కీలకమైన కేంద్రాలవద్ద మరింత పటిష్టంగా రక్షణ ఏర్పాట్లు జరుగుతున్నదని తెలిసింది.

మావోపై లీషావ్-చీ కుట్ర

టోక్యో, ఫిబ్రవరి 16—క్రిందటి ఏడాదిలో మావో సేటుంగ్‌పై కుట్ర జరిగిందని, ఈ కుట్రలో అధ్యక్షుడు లీషావ్—చీకి, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి టెంగ్ సియావో—పింగ్‌కు జోక్యం కలదని పెకింగ్‌లో వాల్ పోస్టర్లు నిన్న ప్రకటించాయి.

మావోకు ప్రధాన రాజకీయ ప్రత్యర్థులైన లిషావ్—చి, టెంగ్‌సియావో—పింగ్‌లపై మరింత తీవ్రమైన దాడి జరపటానికి పూర్వ రంగంగా ఈ లకమైన బహిరంగ నేరారోపణ చేయడం ఇదే ప్రథమమని బాబిస్తున్నారు.

ఇంతకు పూర్వం, మావోపై జరిగిన కుట్రలతో పెకింగ్ మాజీ మేయర్ పెంగ్ చెన్, మరి కొందరు ఉన్నతాధికారులకు సంబంధం కలదని పోస్టర్లు ద్వారా ఆరోపణలు వచ్చాయి.

మావోకు వ్యతిరేకంగా జరిగిన కుట్రలో మాజీ సైన్యాధిపతి నూర్యల్‌లోజాంగ్—చింగ్, కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ మాజీ సభ్యుడు యాంగ్‌షాన్—కున్, లూపింగ్—ఇలు కూడా భాగస్వాములేనని లిన్‌పియావో ఆరోపించారు.

''మనం గనుక వీరందరినీ అణచకపోతే వీరు మనల్ని అణచివేస్తారు. మావో 1966 ఆగస్టులో తన సాంస్కృతిక విప్లవాన్ని ప్రారంభించటానికి ముందే నిజమైన వ్యతిరేక రాజకీయ మార్పులు రాకుండా నిరోధించడానికి మావో అనేక చర్యలు తీసుకున్నారు,'' అని లిన్‌పియావో పేర్కొన్నారు.

ఇదిలా వుండగా కీయాంగ్సి రాష్ట్రంలో తల ఎత్తిన తిరుగుబాటును మావో అనుకూల సైనిక దళాలు అణచివేశాయని నాన్‌చంగ్ రేడియో ప్రకటించింది. ఇటీవల జరిపిన పోరాటం జరిగిన ఖుర్ మంగోలియాలో మావోవర్గం, ప్రత్యర్థివర్గంతో రాజీ సంప్రదింపులు జరిపేందుకు సిద్ధపడినట్లు తెలియవచ్చింది.

'సుస్థిర ప్రభుత్వ స్థాపనకు కాంగ్రెస్‌నే గెలిపించండి'

కేరళ ప్రజలకు కామరాజ్ విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 16—కేరళలో కాంగ్రెసుకు పెద్దమెజారిటీ లభించేటట్లు వోట్లు ఇచ్చి, సుస్థిరంగాను, నిరంతరాయంగాను రాష్ట్రం పురోగమించడానికి తోడ్పడవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నేడు కేరళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 వ తేదీన కేరళలో ఎన్నికలు జరుగనున్న, దృష్ట్యా శ్రీ కామరాజు పై విధంగా విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటన చేశారు.

కేరళ నవజీవనానికి అభివృద్ధి, తీవ్రంగా వ్యాపించిన నిరుద్యోగమంటి ప్రధానమైన సమస్యలు పరిష్కారం కావడానికి అన్నివర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొనగల సుస్థిరమైన మంత్రివర్గం అవసరమని, రాష్ట్ర ప్రయోజనాల సాధనకు కేంద్రంలో పలుకుబడిగల మంత్రివర్గం వుండటం అత్యావసరమని ఆయన పేర్కొన్నారు.

ఇటువంటి సుస్థిరమైన మంత్రివర్గాన్ని కాంగ్రెసు పార్టీ మాత్రమే ఇవ్వగల స్థితిలో కలదని అయితే అధికంగా మెజారిటీ సీట్లతో కాంగ్రెసును ఎన్నికోవలసివున్నదని శ్రీ కామరాజనాడార్ తన ప్రకటనలో వివరించారు. గతంలో కూడా కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్న నాలుగు సంవత్సరాలలో మాత్రమే కేరళ కొద్దిగానైనా అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తించాలని అన్నారు.

అతివాద కమ్యూనిస్టుల నాయకత్వాన ఏడు పార్టీలతో ఏర్పడిన ఐక్య సంఘటన కాంగ్రెసువ్యతిరేకించడానికితప్పనిసరైందనీ కాదని, ఈ ఐక్య సంఘటన నాయకుడు చైనాను బలపరుస్తున్నట్లు తానే ప్రకటించుకున్నారని., చైనాలో జరుగుతున్న సాంస్కృతిక విప్లవం ప్రజా స్వామ్యానికి, మత రహిత విధానానికి విరుద్ధమని, అందుచేత చైతన్యవంతులైన కేరళ ప్రజలు మార్క్సిస్టు కమ్యూనిస్టుల సిద్ధాంతాలను, ఆచరణను వ్యతిరేకిస్తారని తాను నమ్ముతున్నానన్నారు.

కేరళలో కాంగ్రెస్ విజయం: పి.సి.సి. అధ్యక్షుని ప్రకటన

కొట్టాయం, ఫిబ్రవరి 16— కేరళలో ఈసారి జరిగే ఎన్నికలలో కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ లభిస్తుందని తాను భావిస్తున్నట్లు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీకె. సి. అబ్రహామ్ మొన్న రాత్రి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను కాంగ్రెసు పార్టీ పట్ల ప్రజలలో పెంపొందిన అభిమానమే తన అంచనాకు ప్రాతిపదిక అని ప్రతిపక్షాలు ఒకవేళ కాంగ్రెసును వోడించినప్పటికీ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయగలవన్న నమ్మకం తనకు లేదని ఆయన అన్నారు.

ఒకప్పుడు కాంగ్రెసును వ్యతిరేకించినవారు ఇప్పుడు బలపరుస్తున్నారని, వీరిలో మద్దాల్ పద్మనాభన్, కొంతమంది ప్రముఖులైన బిషప్‌లు కలరని ఈ కారణంగానే కాంగ్రెసు గెలవు ఖాయమని తాను భావిస్తున్నానని శ్రీ అబ్రహామ్ పేర్కొన్నారు.

పార్వతీపురం లోక్‌సభ సీటు

సుమారు 60 శాతం పోలు

శ్రీకాకుళం, ఫిబ్రవరి 16 : పార్వతీపురం లోక్‌సభ స్థానానికి నిన్న జరిగిన పోలింగులో 50 శాతం నుంచి 60 శాతం వరకు వోట్లు పోలైనాయి. ఈ స్థానానికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ బి. సత్యనారాయణ, స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ వి. నరసింహారావుల మధ్య ముఖాముఖి పోటీ జరిగింది.

నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులకే పరిస్థితి అనుకూలంగా కనిపించింది. పార్వతీపురం నియోజకవర్గంలో కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీల అభ్యర్థులు పోటీ చేశారు. కాంగ్రెసు అభ్యర్థికే మెజారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది. నాగూరు నియోజకవర్గంలోకూడా కాంగ్రెసుకే మెజారిటీ రావచ్చు. పాతపట్నం (ఎస్. సి.)లో కూడా కాంగ్రెసుకే మెజారిటీ వచ్చేలాగ ఉన్నది. ఉనుకూరు నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి బాబు పరాంకుశంకు కొత్తూరు (గిరిజన) నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి పి. సాలూరు (గిరిజన) నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ బోయిని రాజయ్యకు. పాలకొండ (ఎస్. సి.) నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ అభ్యర్థికి మెజారిటీ వచ్చే అవకాశం కనిపిస్తున్నది.

బొబ్బిలి పట్టణంలోనూ, తాలూకాలోనూ ఈ 13 వ తేదీనుంచి 25 వ తేదీవరకు శిక్షా స్మృతి 114 వ సెక్షన్ అమలు చేస్తూ తాలూకా మేజిస్ట్రేట్ ఉత్తర్వు జారీ చేశారు. బొబ్బిలి రాజాగారు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసుకుంటున్నారు. ఆయన కుమారుడు కుమార రాజలక్ష్మీ సీటుకు టిక్కెట్టు కోరగా, కాంగ్రెసు పార్టీ ఆయనకు బొబ్బిలి లోక్‌సభ సీటుకు టిక్కెట్టు ఇచ్చింది.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. వి. శాస్త్రి, శ్రీ రావు గోపాలరావు 14 వ తేదీ రాత్రి జన్ స్టాండ్‌లో ఏర్పాటు అయిన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ, శ్రీ గౌతు లచ్చన్న సతీమణి శ్రీమతి యశోదాదేవిపై దుర్జనత్వం జరగడాన్ని బట్టి రాష్ట్ర నాయకులకు కూడా భద్రత లేకుండా పోయిందన్న విషయం స్పష్టమవుతోందన్నారు. జనసంఘం నాయకుడు శ్రీ వై. వి. జన్నమంతరావు, డాక్టర్ ఎల్. సూర్యనారాయణ, శ్రీమతులు కె. వెంకటరమణ, జి. స్వాతి కూడా పాల్గొంటారు. (స్వ.)

సమిష్టి విపణిలో బ్రిటన్‌కు స్థానం

పశ్చిమ జర్మనీ విముఖత: కిసింగర్‌తో విల్సన్ చర్చలు విఫలం

బాన్, ఫిబ్రవరి 16—బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్, నిన్న ఇక్కడ పశ్చిమ జర్మనీ ఛాన్సిలరీ కర్ట్ జార్జి కిసింగర్‌ను కలుసుకుని తమ రెండు దేశాల భవిష్యత్తును గురించేగాక, మొత్తం యూరప్‌ను పటిష్టం చేసే సమస్యపై కూడా చర్చించారని తెలియవచ్చింది.

విల్సన్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్‌లు, నిన్న ఉదయం కిసింగర్‌తోను, పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి విల్లీ బ్రాంట్‌తోను ప్రథమ ఘట్టం చర్చలు జరిపారు.

ఈ సమావేశానంతరం విల్సన్, పత్రికల వారితో మాట్లాడుతూ, తమ రెండు దేశాల ప్రయోజనాలనే గాక, మొత్తం యూరప్ ఖండ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తానిప్పుడు బాన్ సందర్శించానని చెప్పారు.

బాన్‌లో లాంచన పూర్వకంగా విల్సన్, బ్రౌన్‌లకు స్వాగతం లభించింది. ఆగోతప్పని సమిష్టి విపణిలో బ్రిటన్‌కు అవకాశ మివ్వాలని పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్‌పై ఒత్తిడి తెచ్చే మూడవలు విల్సన్ పర్యటన ద్వారా ఎక్కడా కనిపించలేదు.

విల్సన్ ప్రభుత్వంలో, బాన్ ప్రభుత్వంలో రెండు రోజులపాటు ఉన్నత స్థాయిలో సంభాషణలు జరిపారు. సమిష్టి విపణిలో బ్రిటన్ చేరడానికి, తోడ్పడవలసిందిగా కోరడానికి లయన ఇక్కడకు వచ్చారు. కాని చర్చల పర్యవసానం మాత్రం విల్సన్ కృషి ఫలించలేదని తెలుపుతున్నది.

వోటర్లను తికమక పెడుతున్న ఎన్నికల చిహ్నాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 15: నేడు పోలింగ్ జరిగిన నల్గొండ జిల్లాలోని అయిదు నియోజకవర్గాలలో స్త్రీ వోటర్లకు అవగాహన, వివాదాస్పదమైన ఎన్నికల చిహ్నాలు గందరగోళం కలిగిస్తున్నట్లు. నల్గొండ, రామన్నపేట, అలిబాద్, భోన్‌గిరి నియోజకవర్గాలలో ఈ రెండు పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. తమ ఎన్నికల విషయంలో కొందరు స్త్రీలు పోలింగ్ అధికారుల సహాయం కోరుతున్నారు.

దైవంపైనే భారం

భోపాల్, ఫిబ్రవరి 16 : మధ్యప్రదేశ్ విధాన సభకు పోటీచేసే ఇద్దరు అభ్యర్థులు తమజయాపజయాలభారం దైవంపైనే పూర్తిగా మోపారు.

దెన్వా నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్న ఆరుగురు అభ్యర్థులలో ఈ ఇద్దరు— శ్రీ భవానీశంకర్‌తివారీ (జనసంఘం), ముకుందలాల్‌డ్యూబే (ఇండిపెండెంటు) ఉన్నారు.

తమ కులదైవం విగ్రహంలో శ్రీ తివారీ గత 15 రోజులుగా గదిలోనే కూర్చుని పూజలు జరుపుతున్నారు. ఆయన బయటకు రావటంలేదు. తనను శ్రీ కృష్ణుడగవాడే ఈ ఎన్నికలలో పోటీచేయమని కోరాడని చెబుతూ శ్రీ డ్యూబె తిరుగుతున్నారు. అందుచేతనే తన విజయానికి శ్రీకృష్ణుడే బాధ్యుడని ఆయన అంటున్నారు.

ఈ ఇద్దరు అభ్యర్థులుకూడా తమకు వోటు వేయాలని కూడా తమకు వోటు వెయాలని ప్రచారం చేసుకోవటంలేదు. ఈ నియోజక వర్గంలో సోమవారము పోలింగ్ జరుగుతుంది.

గుజరాత్‌లో అత్యధిక శాతం వోట్లువేసిన గ్రామాలు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 16 : అహమ్మదాబాద్ జిల్లాలోని కుజాద్ గ్రామంలో విజ్ఞ జరిగిన పోలింగ్‌లో 97 శాతంవోట్లు పోలయినట్లు ఎన్నికల అధికారులకు చేరిన సమాచారాన్నుసరించి తెలుస్తున్నది. దాస్కోరై నియోజకవర్గంలోనిది ఈ గ్రామం. కాంగ్రెసు, స్వతంత్రపార్టీలమధ్య ఇక్కడ తీవ్ర పోటీలు జరుగుతున్నవి. భావనగర్‌జిల్లా రత్నపురి తాలూకాలోని గెహ్వాడ్ గ్రామంలో మూడు గంటల పోలింగ్‌లోనే 90 శాతం వోట్లు పోలయినట్లు తెలుస్తున్నది.

భావనగర్‌జిల్లాలోని ఉమ్రాం నియోజకవర్గంలో 10 మంది అంధులు వోటువేశారు.

సురేంద్రనగర్ జిల్లాలోని దానద నియోజకవర్గములోపురుషులకంటే మహిళలు అధిక సంఖ్యాకులలో వోట్లు వేయడానికి పోలింగ్ కేంద్రలకు వచ్చినారు.

పాట్నాలో కాంగ్రెస్, జనక్రాంతి దళ్ అనుయాయుల కొట్లాట

మూడు చోట్ల పోలింగ్ నిలిపివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : రాష్ట్రాల సార్వత్రిక ఎన్నికలలో తొలిరోజు పోలింగ్ సందర్భంలో కొన్నిచోట్ల స్వల్ప సంఘటనలు, మరి కొన్నిచోట్ల తీవ్ర సంఘర్షణలు జరిగాయి.

దక్షిణ పాట్నా నియోజకవర్గంలోని దైరియా గ్రామంలో కాంగ్రెస్ అనుయాయులకు, జనక్రాంతిదళ్ అనుయాయులకు మధ్య జరిగిన సంఘర్షణను పురస్కరించుకొని అక్కడగల మూడుపోలింగ్ బూత్‌లలో పోలింగ్‌ను వాయిదా వేశారు.

దక్షిణ పాట్నా నియోజకవర్గంలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు పోలింగ్ ప్రారంభమైన ఒక గంటకు పోలింగ్ నిర్వహణాధికారిపై దాడి జరిపి బ్యాలెట్ పెట్టెను ఎత్తుకుని పారిపోయాడు. అధికారులు వెంటనే వారంతా కలసి పెట్టెను తప్పించి పోలింగ్ నిర్వహించారు.

దక్షిణ పాట్నా నియోజకవర్గంలోని ఎపోరియా గ్రామంలో అల్లరిమూక కలసి పెట్టెను కొట్టడానికి గ్రామస్థులందరూ ముఖ్యుడు ఖాళీ తూటాలను ప్రేల్చారు.

శివాలోని గయ గ్రామీణ నియోజకవర్గంలోని ప్రాంతాలలో ఎన్నికల ప్రక్రియపై అత్యాచారం జరిగింది. జిల్లా నియోజకవర్గంలోని బంధాలోపు, గయ గ్రామీణ నియోజకవర్గంలోని ఫంక్రాలోను స్వల్ప సంఘటనలు సంభవించాయి.

పాట్నా సంఘటన : శ్రీ సుందరం వివరణ

పాట్నాని మూడు నియోజకవర్గాలలో పోలింగును వాయిదా వేయవలసిన పరిస్థితిని స్వల్ప సంఘటనలవల్ల ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె.వి.కె. సుందరం తన వివరాన్ని వెల్లడించారు. ఒకటి, రెండు రోజులలో తిరిగి అక్కడ పోలింగ్ జరుగుతుందని ఆయన తెలియజేశారు. అయితే దేని తర్వాత ప్రకటిస్తారు.

—:o:—

పలు పురికి గాయాలు

పాట్నా, ఫిబ్రవరి 14 : సుజ ఘోసూర్ జిల్లాలో కాంగ్రెసు, సంయుక్త సోషలిస్టు పార్టీల కార్యకర్తలకు మధ్య సంఘర్షణలో నేడు పలువురికి గాయాలు తగిలినట్లు ఇక్కడకు ఇందిన అధికార వార్తలవల్ల తెలుస్తోంది.

ఈ సంఘర్షణ బాధితులా గ్రామం విజ్ఞ జరిగింది. ఇది మేజర్‌గంజి పోలీసు స్టేషను అధికారిపరిధిలో వున్నది.

పాత్నాలో కాంగ్రెస్, జనక్రాంతి దళ్ అనుయాయుల కొట్లాట

మూడు చోట్ల పోలింగ్ నిలిపివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16 : రాష్ట్రాల సార్వత్రిక ఎన్నికలలో తొలిరోజు పోలింగ్ సందర్భంలో కొన్నిచోట్ల స్వల్ప సంఘటనలు, మరి కొన్నిచోట్ల తీవ్ర సంఘర్షణలు జరిగాయి.

దక్షిణ పాట్నా నియోజకవర్గంలోని దైరియా గ్రామంలో కాంగ్రెస్ అనుయాయులకు, జనక్రాంతిదళ్ అనుయాయులకు మధ్య జరిగిన సంఘర్షణను పురస్కరించుకొని అక్కడగల మూడుపోలింగ్ బూత్‌లలో పోలింగ్‌ను వాయిదా వేశారు.

దక్షిణ పాట్నా నియోజకవర్గంలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు పోలింగ్ ప్రారంభమైన ఒక గంటకు పోలింగ్ నిర్వహణాధికారిపై దాడి జరిపి బ్యాలెట్ పెట్టెను ఎత్తుకుని పారిపోయాడు. అధికారులు వెంటనే వారంతా కలసి పెట్టెను తప్పించి పోలింగ్ నిర్వహించారు.

దక్షిణ పాట్నా నియోజకవర్గంలోని ఎపోరియా గ్రామంలో అల్లరిమూక కలసి పెట్టెను కొట్టడానికి గ్రామస్థులందరూ ముఖ్యుడు ఖాళీ తూటాలను ప్రేల్చారు.

శివాలోని గయ గ్రామీణ నియోజకవర్గంలోని ప్రాంతాలలో ఎన్నికల ప్రక్రియపై అత్యాచారం జరిగింది. జిల్లా నియోజకవర్గంలోని బంధాలోపు, గయ గ్రామీణ నియోజకవర్గంలోని ఫంక్రాలోను స్వల్ప సంఘటనలు సంభవించాయి.

కిలకపాడులో మహిళలు వోటర్లు

అంతా బూడిదపాలయింది...

చివరి పీల్పు పీల్చి, ఆర్పకుండా అజాగ్రత్తగా పారవేసిన సిగిరెట్టు పీక మంటలు లేవి అంతా బూడిదపాలు చేసింది! ఏళ్ల తరబడి ఎంతో కష్టంమీద పెంచుకుంటూ వచ్చిన ఆ చిన్న వ్యాపార సంస్థ బూడిదపాలయింది.

ఇలా ఎప్పుడైనా మీకు కూడా సంభవించవచ్చు. అయితే, ఆ ప్రమాదంనుంచి మిమ్ము మీరు రక్షించుకోవచ్చు అగ్ని ప్రమాదాలవల్ల సంభవించే నష్టంనుంచియే గాకుండా హఠాత్తుగా సంభవించే ప్రమాదాలనుంచి, నౌకలలోను, మోటారులలోను సంభవించే ప్రమాదాలనుంచి కూడా తగినంత రక్షణ చేకూర్చే పాలసీలను లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మీకు ఇవ్వగలదు.

ఎల్ ఐసి అన్నిరకాల ఇన్సూరెన్స్‌కు